


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 5 సెప్టెంబర్ 2025 పేజీలు 10


కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి పనుల్లో

## జాప్యం జరుగుతుంది...

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బోయిన్పల్లి లోని ఇప్పటికే దాదాపు అన్ని ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించామని పెండింగ్లో ఉన్న పనులు కూడా పూర్తి చేస్తామని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు.
గురువారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ,కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి బోయిన్పల్లి లోని బోయిన్ చెరువు వద్ద వినాయక నిమజ్జనానికి సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం కోటి రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఒకప్పుడు ఈ ప్రాంతం వర్షం వస్తే ఎంతో అస్తవ్యస్తంగా తయారయ్యేదని గుర్రపు టెక్క చెరువు అంతా నిండి చుట్టుపక్కల వారు దోమలతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని అన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ,కేటీఆర్ ఆధ్వర్యంలో బోయిన్ చెరువు సుందరీకరణకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. అందులో భాగంగానే ఈ ప్రాంతంలో కల్వర్టు నిర్మాణం చెరువు సుందరీకరణ పనులు చేపట్టామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పనుల్లో జాప్యం జరుగుతుందని ..నిధులు కేటాయించినా కూడా వేగవంతంగా పనులు జరగడం లేదని అసహనం వ్యక్తం చేశారు... ఈ కార్యక్రమంలో ఈఈ గోవర్ధన్ , డిఈ నిఖిల్ రెడ్డి, ఏఈ ఆశ.. బోయినపల్లి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా చైర్మన్ బర్త్ డే వేడుకలు




సూర్య దినపత్రిక చైర్మన్ నూకారపు సూర్యప్రకాశరావు గారి జన్మదిన వేడుకలు సూర్య ప్రధాన కార్యాలయంలో జరిగాయి. గత 18 వసంతాలుగా దినపత్రికను విజయవంతంగా, వెనుక బడిన కులాలకు బాసటగా నిలచేలా నడిపిస్తున్న చైర్మన్‌గారిని డైరెక్టర్ రామచంద్రరావు, నెట్‌వర్క్ ఇన్‌చార్జి భాస్కర్, న్యూస్ ఎడిటర్ రామ్ గోపాల్, హెచ్.ఆర్ మేనేజర్ నాగభూషణం, ఆర్.ఎం శ్రీనివాస్, కూనిరెడ్డి శ్రీనివాస్, సీటీపీ ఇన్‌చార్జ్ యశోద కృష్ణ సబ్ ఎడిటర్లు ఆర్.వెంకట్రావు, అనిల్, సినీ జర్నలిస్టు పర్విన్ బాబీ, హర్షతో పాటు కార్యాలయ సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలియాచేసారు.

## గణేశుడి ఆశీస్సులు మల్కాజిగిరి ప్రజలపై ఉండాలి: ఎంపీ ఈటల రాజేందర్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: విఘ్నాధిపతి ఆ గణేశుడి ఆశీస్సులు మల్కాజిగిరి నియోజ కవర్గం ప్రజలు అందరి పైన ఉండాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నా రు. గురువారం ఆయన వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో పలు అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి న గణనాథుడి మండపాలను, కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మితో కలిసి దర్శించుకున్నా రు. ప్రత్యేక పూజకు హాజరైన ఎంపీ, కార్పొరే టర్ ను గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయా మండపాలు వద్ద అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. మిగతా 2లో

## యుద్ధప్రాతిపాదికన కొత్త ఎస్టీపీల నిర్మాణం పనులు ప్రారంభించాలి

జలమండలి ఎండి అశోక్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్ మెజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): దసరాలోపు కొత్త సీవరేజి ట్రీట్మెంట్ ప్లాంట్ల (ఎస్టీపీల) నిర్మాణ పనులు ప్రారంభించాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి పేర్కొన్నారు. నూతనంగా అమృత్- 2.0 పథకంలో భాగంగా నిర్మించే 39 ఎస్టీపీల నిర్మణంపై గురువారం ఖైరతాబాద్ లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో సమీక్ష నిర్వహిం చారు. ఓఆర్ఆర్ పరిధిలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొషన్ ప్రాంతాల్లో ప్రభుత్వం అమృత్- 2.0 పథకంలో భాగంగా రూ. 3,849.10 కోట్ల వ్యయంతో మురుగు శు ద్ధి కేంద్రాల నిర్మాణానికి పరిపాలన అనుమతి ఇచ్చింది. రెండు ప్యాకేజీ - 2 కింద నిర్మించనున్న 39 ఎస్టీపీల పురోగతిని ఆయన అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను అడిగి తెలుసు కున్నారు. భూవివాదాలు లేకుండా భూమి అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ఎస్టీపీల నిర్మాణానికి ప్లాన్లను వెంటనే ఖరారు చేయాలని ఆయన ఆదేశించారు. భూవి వాదాలు ఉన్న ప్రాంత స్థానిక కలెక్టర్‌లతో మిగతా 2లో

## వారసత్వ కళ సంపదను కాపాడుకోవాలి

- సికా అధ్యక్షుడు డాక్టర్ చక్రవర్తి - రవీంద్రభారతిలో భరతనాట్య, ఒడిస్సీ నృత్య ప్రదర్శనలు



రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 4 : వారసత్వ కళ సంపదను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సికా అధ్యక్షుడు డాక్టర్ చక్రవర్తి, కళా విమర్శకురాలు జి. అన్నా రావు అన్నారు. ఓరిస్సా డాన్స్ అకాడమీ భువనేశ్వర్ ఆధ్వర్యంలో "రసభైవా" మిగతా 2లో



# గణేశుడి ఆశీస్సులు మల్కాజిగిరి ప్రజలపై ఉండాలి: ఎంపీ ఈటల రాజేందర్





**మొదటిపేజీ తరువాయి...** ప్రధానంగా శ్రీ సాయి నగర్ వెల్ఫేర్ అసోసియే షన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపా న్ని, అలాగే ఇదే కాలనీలో ప్రవీణ్ ఆధ్వర్యం లో నెలకొల్పిన గణేష్ మండపాన్ని దర్శించు కున్నారు. వినాయక్ నగర్ లో లైన్ నెంబర్ -39 లో స్వరూప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి న గణనాధుడి మండపాన్ని సందర్శించారు. బండచెరువు సమీపంలోని లాల్ వాణినగర్ వినాయక దేవాలయం వద్ద ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని వారు దర్శించుకున్నారు. అనంతరం లాల్ వాణినగర్ లో ఆలయం దగ్గర జమ్మి మొక్క ను ఎంపీ నాటారు. అదే విధంగా మల్కాజి గిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ తో కలిసి మల్కాజిగిరిలోని పలు గణేష్ మండ పాలను ఎంపీ సందర్శించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తి భావాన్ని మరింత పెంపొందిస్తాయన్నారు. ఈ సందర్భంగా మల్కాజిగిరిలోని ప్రతి కాలనీలో నిర్వాహ కులు గణనాధుడి మండపాలను ఏర్పాటు చేసి ఎంతో భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజుల పాటు వినాయకుడికి పూజలు నిర్వహించ డంతో పాటు ఆనవాయితీ ప్రకారం భక్తులకు అన్నదానం కార్యక్రమాలనునిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాలలో బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కో-కోశాధికారి జీడి బాలచందర్ గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్య వర్గ సభ్యులు దొమ్మాటి
సంతోష్ కుమార్, సీనియర్నా నాయకులు ఓం ప్రకాష్, గోపాల్, మల్లేష్ యాదవ్, జగదీష్ చారి, తిరుమల, సుమలత, లక్ష్మీ, గోపాల కృష్ణ యాదవ్ , సంతోష్ , సాయిరామ్, రాజేష్, సోమనాథ చారి, వెంకటేష్, మల్లేష్, రాములు పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపాదికన కొత్త ఎస్టీపీల నిర్మాణం పనులు ప్రారంభించాలి



**మొదటిపేజీ తరువాయి...** సమీక్ష సమావేశం ఏర్పాటు చేయమని ఎస్టేట్ ఆఫీసర్ కు సూచించారు. భూవివాదాలు ఉన్న ప్రాంత ఎస్టీపీల నిర్మాణానికి ప్రత్యామ్నాయ ప్రాంతంలో భూమిని గుర్తించాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

అలాగే స్థలాభావం వద్ద తక్కువ స్థలంలో ఎక్కువ సామర్థ్యం నిర్మించే అవకాశాలను అవకాశాలను అధ్యనం చేసి దానికి సంబంధించిన టెక్నాలజీని అన్వేషించాలని అధికారులను ఎండీ కోరారు. పనులు మొదలు పెట్టిన మొదలు తుదివరకు ఎస్టీపీ ప్రాజెక్టు నిర్మాణం సంబంధించిన టైం లైన్లను నమోదు చేసి సమర్పించమని అధికారులను ఆదేశించారు. అలాగే వీలైనంత త్వరగా సాయిల్ టెస్టులను కూడా పూర్తి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్, సీజీఎంలు పద్మజ, సుజాత, వాస సత్యనారాయణ, ఈవో విజయ కుమారి, జీఎంలు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.ఎస్టీపీ ప్రాజెక్టు స్వరూపం:మొత్తం ఎస్టీపీల సంఖ్య: 39మొత్తం సామర్థ్యం: 972 ఎమ్మెల్డీలువ్యయం రూ.3,849.10 కోట్లుఎస్టీపీల నిర్మాణ ప్రాంతం.. సామర్థ్యాలు:మొత్తం 39 ఎస్టీపీలు అమీన్‌పూర్, తెల్లాపూర్, ఇక్రిసాట్, ఉప్పేబావి, బాచుగూడ, తిమక్క చెరువు, గాంధీ గూడెం, పీర్జాదిగూడ, నాగారం, నర్సింగ్ (ఓఆర్ఆర్), సాంగం (బాపూఘాట్), హైదర్‌షాహ్‌కోట, ఫతే నగర్, చిట్రాపురి కాలనీ, హైదరాబాదు పబ్లిక్ స్కూల్, మీర్‌పేట్, మసాబ్ చెరువు, కాప్రా, రవిర్యాల్, బొంగులూరు వంటి ప్రాంతాలలో నిర్మాణం.ప్యాకేజీ -మొత్తం ఎస్టీపీల సంఖ్య: 16మొత్తం సామర్థ్యం: 493.50 ఎమ్మెల్డిలువ్యయం రూ.1878.55 కోట్లుప్యాకేజీ%-మొత్తం ఎస్టీపీల సంఖ్య: 22మొత్తం సామర్థ్యం: 471.50ఎమ్మెల్డిలువ్యయం రూ.1906.44 కోట్లుమరో ఎస్టీపీ పిపిపి మోడ్ (పటేల్ చెరువు):వ్యయం రూ.64.11 కోట్లుమొత్తం ఎస్టీపీల సంఖ్య: 1మొత్తం సామర్థ్యం:7 ఎమ్మెల్డిలు

# వీరభద్రా నగర్ కాలనీలో గణపయ్య పూజలు







హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ డివిజన్ పరిధిలోని వీరభద్రా నగర్ కాలనీ శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం రోడ్డు డెవలప్ మెంట్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని రవీందర్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్ గౌడ్, భాస్కర్ సాగర్, గడ్డం బాలు, కాంగ్రెస్ నాయకులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం సుజాతారెడ్డి, సునీల్, ఆయా పార్టీల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వారసత్వ కళ సంపదను కాపాడుకోవాలి



**మొదటిపేజీ తరువాయి...**
అనే శీర్షికతో భరతనాట్య, ఒడిస్సీ నృత్య ప్రదర్శనలు రవీంద్ర భారతిలో నిర్వ హించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ చక్రవర్తి, జి అన్నారావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. చరిత్ర సజీవంగా నిలిచి ఉండే విధంగా ఒరిస్సా, భరతనాట్య నృత్యాల ను కళాకారులు ప్రదర్శించారని తెలిపారు. భరతనాట్య గురు పద్మశ్రీ డాక్టర్ ఆనంద్ శంకర్ జయంత్ నృత్య దర్శకత్వంలో మన్యం వీరుడు అల్లూరి సీతారా మరాజు దేశభక్తిని సజీవంగా 23 మంది కళాకారులతో నృత్యంతో పాటు మార్షల్ ఆర్ట్స్, త్రిల్లింగ్ ఫైట్ సన్నివేశాలతో నృత్యాన్ని ప్రదర్శించారు. ఒడిస్సీ డ్యాన్స్ అకాడమీ భువనేశ్వర్ ఆధ్వర్యంలో పద్మశ్రీ డాక్టర్ అరుణ మొహంతి దర్శకత్వంలో గీత మహత్యం నృత్యాన్ని ప్రదర్శించి భగవద్గీత తత్వశాస్త్రం జీవితాలకు సంబంధించిందని కళాకారులు నృత్యలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

# శ్రీ గణనాథునికి ప్రముఖుల పూజలు



చార్మినార్, మేజర్ న్యూస్: ఘన్సీబజార్ నవయువక సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శ్రీ గణనాథుని కి హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ.జగన్, మాజీ పీపీ రాజేందర్ రెడ్డి,మాజీ రెవెన్యూ జి పి హైకోర్టు విజయలక్ష్మి, మాజీ ఎసిపి అశోక్ చక్రవర్తి లు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వ్యాపారవేత్త శివ కుమార్ అగర్వాల్.సంఘం ప్రతినిధులు రాంకుమార్, జుత్తు,ధీరజ్,దీర్,వీర్, వినాయక,జ్యోతేందర్,సుభాస్, విష్ణు,విశాల్,అనిల్ రాజ్ లు పాల్గొన్నారు.

# చిన్నారులతో కలిసి లంబోదరుడికి పూజలు

### విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుంది - బొంతు రామ్మోహన్ సూచన



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. బోరబండ డివిజన్ రాజ్‌నగర్ వినాయక మండపంలో కొలువు దీరిని లంబోదరుడికి స్థానిక కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తాన, పరిసర బస్తీలకు చెందిన చిన్నారలతో కలిసి టీపిసిసి ఉపాధ్యక్ష్యులు, నగర మాజి మేయర్ బొంతు రామ్మోహన్ ప్రేత్యక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ రాబోవు కాలమంతా విద్యతోనే మంచి భవిష్యత్తు ఉంటుంది. నిర్లక్ష్యం వహించకుండ ప్రతీ ఒక్క విద్యార్థి చదువుపై దృష్టి పెట్టాలని సూచిస్తు రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఉండే విధంగా ఆశ్శీసులు అందజేయాలని వినాయకున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జై భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న దివంగత జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత గోపీనాథ్ భరత్‌నగర్‌కి విచ్చేసి మహాగణపతి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. - అల్లాపూర్, మేజర్‌న్యూస్

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి రాజీవ్ గాంధీనగర్ లోని లయన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరసిద్ధి వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గోని భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాథుడి శోభయాత్ర కార్యక్రమంలో యువతి, యువకులు, భక్తులు, ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, సన్నీ, విజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎర్రోళ్ల విష్ణు, ప్రవీణ్, కేశవ్, ఎర్రోళ్ల శివ, హరీష్, నాని, నాగేష్, గౌతం ప్రసాద్, వీరేశ్, కావలి సాయికిరణ్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.





మౌలాలి డివిజన్ పరిధిలోని షఫీ నగర్ కాలనీలలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని నిర్వాహకులు ఆహ్వానం మేరకు బీఆర్ ఎస్ గ్రేటర్ మాజీ కార్యదర్శి అమీనుద్దీన్, సీనియర్ నాయకులు వంశీ ముదిరాజ్, ఎంఏ ఖుద్దూస్, గౌలీకర్ దినేష్ , మహేష్.గౌడ్, నవాబ్ దర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. -మల్కాజిగిరి, మేజర్ న్యూస్



గౌతంనగర్ లో టాలెంట్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపంలో గణనాధుడికి భక్తి శ్రద్ధలతో పూజలు జరుగుతున్నాయి.కాంగ్రెస్ సీనియర్ నేత బి.మోహన్ రాజు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. పూజకు హజరైన ఆహుతులను, ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.-మల్కాజిగిరి, మేజర్ న్యూస్:



విగ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కెపిహెచ్బి డివిజన్లోని గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు .. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ...ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, రాజేష్ కెపిహెచ్బి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి విరాళం అందజేసిన తాళ్ల మహేందర్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ప్రసిద్ధి చెందిన శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానమునకు శ్దాత శ్రీ తాళ్ళ మహేందర్ గురువారం దేవస్థానమునకు విచ్చేయు భక్తులకు అన్నదాన కార్యక్రమము నిమిత్తము 2600 కిలోల బియ్యాన్ని అందించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు కృషిగా రూ.2,00,000/-లు విరాళముగా అందచేసినారు.ఈ సందర్భంగా వారికి ఆలయ కార్యనిర్వహణాధికారి, పాలక మండలి చైర్మన్, ధర్మకర్తలు అభినందనపూర్వక సన్మానము చేసినారు. ఆలయ పండిత అర్చకులు ఆశీర్వచనము అందించి స్వామి వారి ప్రసాదములు అందించారు.



ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సత్తిరెడ్డి కాలనీలో గల విగ్నేశ్వరుని కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు నోరి సత్యమూర్తి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలో పాల్గొని ఆయన స్వామి వారి ఆశీర్వాదం తీసు కున్నా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, శంకర్, రాము, రోజా రమణి వాజిద్ లఖాన్, హరికిషన్ కృష్ణవేణి, రవి, కాలనీ ప్రతినిధులు మధు యాదవ్, వరప్రసాద్, భాను, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.-మల్కాజిగిరి, మేజర్ న్యూస్

# ప్రాణాల మీదకు తెచ్చిన కరక్కాయ

**- నిద్రలో మింగేయడంతో ఊపిరితిత్తుల్లో ఇరుక్కుని తీవ్ర సమస్య**

**- సమయానికి గుర్తించి రెండు ముక్కలుగా తొలగించిన కామినేని వైద్యులు**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: దగ్గు వస్తోందని రాత్రి నిద్ర పోయేటప్పుడు కరక్కాయ బుగ్గన పెట్టుకోవడం ఓ మహిళ ప్రాణాల మీదకు తెచ్చింది. హైదరాబాద్ నగరానికి చెందిన 57 ఏళ్ల విజేత అనే మహిళకు దగ్గు బాగా ఎక్కువగా వస్తుందని రాత్రి నిద్రకు దగ్గుతో ఇబ్బంది అవుతుందని, ఆమె కరక్కాయ బుగ్గన పెట్టుకుని పడుకున్నారు. నిద్రలో తెలియకుండానే దాన్ని మింగేశారు. అది కాస్తా శ్వాసనాళాల్లోకి వెళ్లిపోవడంతో ఆమెకు తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఇందుకు సంబంధించిన వివరాలను ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ ఈ రవీందర్ రెడ్డి డాక్టర్ భరత్ జానపాటి తెలిపారు. విజేత అనే ఈ మహిళకు కొంతకాలంగా వాతావరణంలో మార్పుల కారణంగా దగ్గు వస్తోంది.కూర్చున్నప్పటి కంటే పడుకుని ఉండే స్థితిలో దగ్గు ఎక్కువ అవుతుంది.రాత్రి నిద్రకు ఆటంకం కలుగుతుందని, దగ్గు తగ్గడానికి ఆమె ఒక కరక్కాయ బుగ్గన పెట్టుకున్నారు. నిద్రలో పొరపాటున దాన్ని మింగేశారు. దాంతో ఆమెకు విపరీతమైన దగ్గు, ఆయాసం, ఊపిరి అందకపోవడంతో బాధపడుతూ కామినేని ఆస్పత్రి ఎమర్జెన్సీ కు వచ్చారు. అక్కడ సీనియర్ కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డా. రవీందర్ రెడ్డి చూసి, శ్వాస ఆడటం లో ఎక్కువగా ఇబ్బంది ఉంటడంతో ఆమెను వెంటిలేటర్ మీద ఉంచి, ఐసీయూ లో అడ్మిట్ చేశారు. ఆమెకు చెస్ట్ ఎక్స్-రే, హెచ్ఆర్ సీటీ స్కాన్ పరీక్షలు చేయగా ఎడమ శ్వాసనాళాలలో ఏదో అడ్డు పడినట్టు, దాని కారణంగా ఎడమ ఊపిరితిత్తులు పూర్తిగా మూసుకుపోయినట్టు గుర్తించారు. వెంటిలేటర్ పైన ఆమె ఆరోగ్యం కాస్త మెరుగుపడ్డాక కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డా. భరత్ జానపాటి బ్రాంకోస్కోపీ ద్వారా శ్వాసనాళాలను పరీక్షించారు .ఎడమ శ్వాసనాళం ఒక పదార్థంతో మూసుకుపోయినట్టు గుర్తించారు. దాంతో ఆమెకు ఫ్లెక్సిబుల్ బ్రాంకోస్కోపీ చికిత్స చేయాలని నిర్ణయించారు. ఇదివరకే ఆమెకు అధిక రక్తపోటు, థైరాయిడ్, గుండె సమస్య ఉన్నాయి. గతంలో ఒకసారి యాంజియోప్లాస్టీ కూడా చేశారు. అందువల్ల ఈ ప్రక్రియ ప్రాధాన్యత సంతరించుకుంది. అనస్తీషియా టీం సహకారంతో ఆపరేషన్ థియేటర్లో ఈ ప్రక్రియ మొదలుపెట్టారు. బ్రాంకోస్కోపీ ద్వారా రాట్ టూత్ ఫోర్సెప్స్ అనే ప్రత్యేకమైన పరికరం సహాయంతో ఎడమ శ్వాసనాళంలో రెండు ముక్కలుగా బలంగా ఇరుక్కుపోయిన కరక్కాయను పేషెంట్ కు ఎటువంటి హాని కలగకుండా విజయవంతంగా తీశారు.బ్రాంకోస్కోపీ చేసిన తర్వాత తీసిన ఎక్స్-రేలో ఎడమ ఊపిరితిత్తులు పూర్తిగా తెరుచుకున్నాయి. రోగి పరిస్థితి కూడా చాలా మెరుగుపడింది. ఎడమ ఊపిరితిత్తులు బాగా పనిచేస్తోందని నిర్ధారించుకున్న మరుసటి రోజు ఆమెను డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా డా. భరత్ జానపాటి మాట్లాడుతూ "ఈ రకంగా శ్వాసనాళాలోకి, ఉపిరితిత్తులలోకి బయట పదార్థాలు వెళ్లడం ముఖ్యంగా చిన్నపిల్లల్లో, లేదా న్యూరోలాజికల్ సమస్యలు ఉన్న వారిలో తరచూగా చూస్తూ ఉంటాం. కానీ కొన్ని సందర్భాల్లో ఆరోగ్యంగా ఉన్నవారిలో కూడా పడుకునే సమయాల్లో కరక్కాయలు, లేదా వక్క పలుకులు లాంటివి బుగ్గన పెట్టుకొని పడుకునే అలవాటు ఉన్నవారికి ఇలాంటి ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు బ్రాంకోస్కోపీ ప్రక్రియ ద్వారా వాటిని తొలగించటం సాధ్యం" అని ఆయన తెలిపారు.

# వీర్ సావర్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: లక్ష్మీనగర్ కాలనీలో వీర్ సావర్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద బుధవారం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ప్రత్యేక పూజా కార్యక్రమానికి మల్కాజిగిరి అడిషనల్ డిసిపి వెంకట రమణ, సీనియర్
నాయకులు మండలి రాధాకృష్ణా యాదవ్, గున్నాల లక్ష్మణ్ గౌడ్, అమీనుద్దీన్, వంశీ ముదిరాజ్, కరణంగోపి, రమేష్ గౌడ్, రిపోర్టర్ వడ్లోజు జ్యోతిర్మయ చారి హజరైనారు. కాలనీ ఫౌండర్ మెంబర్, మాజీ అధ్యక్షులు వగ్గు చంద్రశేఖర్ రావు అతిథులను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వీర్ సావర్కర్ యూత్ సభ్యులు బర్కల హరీష్ రెడ్డి, చిందం అజయ్, కిరణ్ గౌడ్,వగ్గు కార్తీక్,వగ్గు సాయి తేజ, ధీరజ్, వెంకట్, మిట్టపల్లి రాకేష్ గౌడ్, నిఖిల్ గౌడ్, రాహుల్ గౌడ్, యశ్వంత్ గౌడ్, సాయి చరణ్, అవినాష్, శివ, అప్పాల జశ్వం



త్, రోహిత్, సంతోష్, రాకేష్, సాయినాథ్, కాలనీ వాసులు వగ్గు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## గణేష్ పూజలో పాల్గొన్న కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో నెల కొల్పిన గణేష్ మండపాలను కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ దంపతులు సందర్శించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. స్వామి వారి పూజకు హజరైన కార్పొరేటర్ దంపతులను, ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# గణపతి విగ్రహాల సందర్శన ...

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ అధ్యక్షుడు గుంటి కుమార్ చౌదరి యాదవ్ గణపతి విగ్రహాలను సందర్శించి పూజలు నిర్వహించారు. విగ్రహ కమిటీల ఆహ్వానం మేరకు ఇతర నాయకులతో కలిసి సందర్శించన ఆయన



విఘ్నాలు తొలగించే గణపయ్య తెలంగాణ రాష్ట్రంను సుభిక్షంగా ఉండేలా చూడాలని వేడుకున్నారు. నిమజ్జనంను శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని కోరారు. పలు విగ్రహ కమిటీల వారు ఆయనను శాలవతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో నేతలు శ్రీనివాస్ యాదవ్ , సుదర్శన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF
HONBLE XXI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT
AT HYDERABAD
O.S.No. 3564 of 2025

Between:
Nemalikanti Anjani Devi and others .. Plaintiffs
And
The Tahsildar, Ameerpet Mandal and another .. Defendants

To,
ALL CONCERNED
(Defendant No.2)

Please take notice that the above suit has been filed by the plaintiffs, Nemalikanti Anjani Devi and two (2) others for declaration of legalheirs of late Nemalikanti Sreeramachandra Moorthy. The above suit is posted to 25-09-2025, if any person or persons have any objections or claims, may appear before the Honble court and file objections on or before 25-09-2025 at 10.30 AM., either in person/s or through Advocate, failing which the case will be decided on merits as per law.

// BY ORDER OF THE COURT //
Sd/- P. RAGHAVENDRA RAO
VENKAT REDDY
P.S.S. RAO
Advocates
Counsel for the Plaintiffs

IN THE COURT OF THE HON'BLE III ADDL JUNIOR CIVIL JUDGE CUM XXV ADDL JMFC: RANGA REDDy DISTRICT: AT RAJENDRANAGAR
O.S.No. 494 of 2025

Between:
Kantola Mallesh & Others ....Plaintiffs
And
The Tahsildar, Shamshabad Mandal, R.R.District & All Concerned ...Defendants

NOTICE

Please take notice that the above suit has filed by the plaintiffs for Suit for declaration declaring the plaintiffs as the legal heirs of Deceased SMT K SATHYAMMA W/O KANTOLA MALLESH, before the above Hon'ble court against the Respondent No.2 all Concerned. If any person or persons have any interest or objection they may appear before the above Hon'ble court and the above suit is posted on Dated: 07-10-2025, at 10:30 A.M for your Appearance. If fail to appear on the above said date and time the matter will be decided as per law.

SCHEDULE OF PROPERTY

All that the open plot No.1989, admeasuring 200 Sq.yards or 167.36 Sq.Meters in Sy. No.52, 53 and 86, Situated at LAKSHMI MEGA CITY-II, Peddashapur Village & GP, Shamshabad Mandal, R.R.District and bounded as follows: North:Plot No.1990, South:Plot No.1988, East:Plot No.1958, West: 30-0- Ft Wide Road

(BY ORDER OF THE COURT) For
M.Y LAW FIRM & ASSOCIATES
Sd/- M Y LAW FIRM & ASSOCIATES
Advocates, Office at: Flat No.201, J D Residency, Shamshabad Municipal, Ranga Reddy Dist, Telanagan State - 501 218 CELL: 9182541234.

# ఘనంగా చైర్మన్ బర్త్ డే వేడుకలు

























## గ్రామ పాలక అధికారిగా ఏంపిక అయిన పూర్వ వి.ఆర్.ఓ.లకు-వి.ఆర్.ఏ.లకు ఈనెల 5వ తేదిన హైటెక్స్‌లో నియామక పత్రాల అందజేత



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గ్రామ పాలక అధికారి పోస్టుకు అర్హత పొందిన పూర్వ వి.ఆర్.ఓ.లకు,వి.ఆర్.ఏ.లకు నియామక ఉత్తర్వుల పత్రాలను ఈనెల 5వ తేదిన హైటెక్స్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి చేతులమీదుగా అందజేస్తున్నందుకుగాను, తెలంగాణ వి.ఆర్.ఓ.ల జే.ఏ.సి. చైర్మన్ గోల్కొండ సతీష్,సెక్రెటరి జనరల్ హరాలే సుధాకర్‌రావు,అడిషనల్ సెక్రెటరి జనరల్ పల్లెపాటి నరేష్‌లు ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు,సి.సి.ఎల్.ఏ. డి.ఎస్.లోకేష్‌కుమార్,తెలంగాణ ఉద్యోగ జే.ఏ.సి.,వి.ఆర్.ఓ. జే.ఏ.సి. నాయకులగార్కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం ఎన్నో ఏళ్ళ పోరాటానికి ప్రతిఫలం పొందే అవకాశం వచ్చిందని,అయినా సగం మేరకే మన స్వప్నం సాకారం అయిందని, పూర్తిస్థాయిలో మన స్వప్న సాకారం అయ్యేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. ఒక తల్లినుంచి పిల్లలు దూరమైనప్పుడు ఎంత బాధపడతారో,అంత బాధను గత మూడేళ్లుగా పూర్వ వి.ఆర్.ఓ.లు అనుభవించారని,ఈవిషయంపై వి.ఆర్.ఓ.ల జే.ఏ.సి. ప్రభుత్వంలోనిన పెద్దలను కల్సి పలుమార్లు విన్నవించడం జరిగిందని, రాష్ట్రంలోని అతిపెద్ద సంఘాల ప్రతినిధులు అయిన మారం జగదీశ్వర్,ఏలూరు శ్రీనివాసరావు,ముజీబ్‌హుస్సేనీలులాంటి వారి సహకారంతో తెలంగాణ ఉద్యోగ జే.ఏ.సి. ఇచ్చిన వినతిపత్రంలో తమ సమస్యలను,ప్రధాన డిమాండ్‌గా చూపించి వారిద్వారా ప్రభుత్వ పెద్దలను ఒప్పించడంవల్లనే,ఈనెల 5వ తేదిన పూర్వ వి.ఆర్.ఓ.లను తిరిగి రెవెన్యూ శాఖలోకి జి.పి.ఓ.లుగా తీసుకువచ్చేందుకు ప్రధాన కారణం అయ్యిందని వారు గుర్తుచేశారు. జిపిఓల నియామకం రెవెన్యూ శాఖకి అత్యంత అవసరమంటూ ప్రభుత్వానికి తెలియజేసిన రెవెన్యూ శాఖ ముఖ్య నాయకులు వంగా రవీందర్‌రెడ్డి,గౌతంకుమార్‌గార్లకు హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు చెప్పారు. పూర్వ వి.ఆర్.ఓ.లు జి.పి.ఓ.లుగా క్వాలిఫై అయిన పూర్వ వి.ఆర్.ఓ.లకు,పూర్వ వి.ఆర్.ఏ.లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. ఈనెల 5వ తేదిన హైదరాబాద్ జిల్లాకు చెందిన 41 మందికి,నాన్ లోకల్‌కు చెందిన ఇద్దరికి గ్రామ పాలక అధికారి పోస్టు నియామక పత్రాలను అందుకుంటున్నారని,వీరందరికి వి.ఆర్.ఓ. తెలంగాణ జే.ఏ.సి. తరపున ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు.

## గురువులకు ఘనంగా సన్మానం చేసిన వర్కింగ్ ప్రొఫెషనల్ విద్యార్థులు..



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదరాబాద్ నగరంలోని ప్రతిష్టాత్మకమైన జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో ఘనంగా టీచర్స్ డే ను నిర్వహించారు. జేఎన్టీయూ లో బీటెక్ చదువుతున్న వర్కింగ్ ప్రొఫెషనల్ కోర్సు చేస్తున్న విద్యార్థులందరూ మెకానికల్ విభాగంలోని సెమినార్ హాల్లో తమకు బోధిస్తున్న మెకానికల్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ నాగ శారద, రాంజీ, డాక్టర్ వసంత్ కుమార్, స్రవంతి, అజయ్, శంకర్ గౌడ్, భ్రమర, కిషన్, కిషోర్,రవి అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వెంకట రామయ్య, శీను దేవారపు, సిహెచ్‌వి రామారావు, కిరణ్ శిష్లా పాల్గొన్నారు.

## పార్వతి పుత్రునికి ప్రత్యేక పూజలు చేసిన కిలారి మనోహర్



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఏజీ కాలనీలోని గణేశ్ మండపంలో మాజీ కార్పొరేటర్, బీజేపీ సీనియర్ నాయకులు కిలారి మనోహర్ గురువారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వెంగళరావునగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు నవీన్, షరీఫ్, ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

సీతాఫలమండి, మేజర్ న్యూస్:
సీతాఫలమండిలోని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, బీజేపీ నాయకులు.



## భవిష్యత్తులో నీటి సమస్య లేకుండా కృషి చేస్తా : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కేటీఆర్ ఆధ్వర్యంలో శ్రీశ్రీ నగర్, ఇందిరానగర్ లోని ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలకు ఇబ్బంది లేకుండా చూసుకున్నామనికూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తో కలిసి శ్రీశ్రీ నగర్లోని 20 లక్షలు, ఇందిరానగర్ లోని 55 లక్షల రూపాయల వాటర్ పైప్లైన్ పనులకు శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు ఈ ప్రాంతం విద్యుత్ ,రోడ్లు, మంచినీటి సమస్యలతో ప్రజలు చాలా ఇబ్బంది పడేవారని కానీ నేడు 90 శాతం మౌలిక సదుపాయాలకి ఎక్కడ ఇబ్బందులేకుండా చేసామని అన్నారు... భవిష్యత్తులో కూడా వీరికి ఎలాంటి ఇబ్బంది రాకుండా తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు ... త్వరలోనే ఈ మంచినీటి పైప్లైన్ పనులు కూడా పూర్తిచేసి వీరికి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు, కాలనీవాసులు ..తదితరులు పాల్గొన్నారు.

## గణపతి పూజలో మధుయాష్కి గౌడ్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :గణపతి నవరాత్రులలో భాగంగా చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీ రోడ్ నెంబర్ . 7 లో శ్రీరామ్ సేన గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటుచేసిన గణేష్ మండపం లో టీపీసీసీ చైర్మన్ ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధు యాష్కి గౌడ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్, ఆల వెంకటరెడ్డి, ఈ పూరి బద్రీనాథ్ గుప్తా ,అంతటి శ్రీనివాస్ గౌడ్, రమాకాంత్ గుప్త, పల్లెల నరసింహారెడ్డి, యాదవ రెడ్డి, మనోహర్ ,కార్తీక్ ముదిరాజ్ ,రంజిత్ గుప్తా ,శ్యామ్, దీపక్ ముదిరాజ్ ,గురు ప్రసాద్ గుప్త, రవీందర్ రెడ్డి, రాణి రెడ్డి ,అమల ముదిరాజ్, సిరిసినగండ్ల యాదమ్మ, పద్మమ్మ ,కిష్టమ్మ, సరిత ,కిష్టమ్మ ,సుష్మిత, మమత, నిర్మల, అనూష ,మట్ట మంగమ్మ, శృతి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక స్పృహ ఉన్న జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోండి

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి. నరసింహ విజ్ఞప్తి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సామాజిక స్పృహ, భారత రాజ్యాంగాన్ని కాపాడే ప్రతిపక్షాల కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి ను ఎన్నుకోవాలని పార్లమెంట్ సభ్యులకు సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి. నరసింహ విజ్ఞప్తి చేసారు. హైదరాబాద్, బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఈ.టి. నరసింహ మాట్లాడారు. నిరంకుశ నియంతృత్వ పాలన నుండి భారతదేశాన్ని రక్షించడానికి, భారత రాజ్యాంగం , న్యాయవ్యవస్థల్లో నిష్ణాతుడుగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఉన్నాడని చెప్పారు. గతంలో సల్వాజుడుం రద్దు చేయాలనీ ఇచ్చిన తీర్పు పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆయనను ఉద్దేశించి, అర్బన్ నక్సలైట్ అని, అలా తీర్పు ఇవ్వకపోతే ఈపాటికి నక్సలిజం అంతమైపోయేదని చెప్పడం దుర్మార్గమని అన్నారు. సల్వాజుడుం అనధికార పోలీస్ వ్యవస్థ నెలకొల్పిన హింసాత్మక సంస్థ అని అమిత్ షా కు తెలియదా అని ప్రశ్నించారు. దేశ సామాజిక, ఆర్థిక , రాజకీయ న్యాయంను రక్షించడంలో సుప్రీం కోర్ట్ న్యాయమూర్తిగా కీలక పాత్ర పోషించారని గుర్తు చేసారు. ఇటువంటి వ్యక్తిని ఉపరాష్ట్రపతిగా గెలిపించుకోవడం మన అందరికీ అవసరమని స్పష్టం చేశారు. పార్లమెంట్ సభ్యులు అందరు ప్రతిపక్షాల కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి కి మద్దతు ఇచ్చి గెలిపించాలని ఈ.టి. నరసింహ కోరారు. హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం పదిలంగా ఉండాలంటే



సుదర్శన్ రెడ్డి గెలుపు ముఖ్యమని అన్నారు. అభిమానమున్న పార్లమెంట్ సభ్యులు ఆయనకు ఓటు వయాలని విజ్ఞప్తి చేశారు .అనంతరం ఇటీవలే జరిగిన సిపిఐ రాష్ట్ర మహాసభలలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన హైదరాబాద్ పాతబస్తీ కి చెందిన సిపిఐ రాష్ట్ర నేత ఈ.టి. నరసింహ ను హైదరాబాద్ హైదరాబాద్ జిల్లా సమితి శాలువా గజమాలతో ఘనంగా సన్మానించింది. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఛాయాదేవి, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్,సహాయ కార్యదర్శి కమతం యాదగిరి,జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రమోహన్ గౌడ్,పడాల నలిని, నేర్లకంటి శ్రీకాంత్, కాంపల్లి శ్రీనివాస్, షేక్ శంషుద్దీన్,మామిడిచెట్ల వెంకటస్వామి, మహమ్మద్ సలీం తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడి మండపాలను దర్శించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి,ఈస్ట్ ఆనంద్ బాగ్, వినాయక్ నగర్, నేరేడ్ మెట్ డివిజన్ లలోని వివిధ కాలనీలలో పలు అసోసియేషన్ ల ఆధ్వర్యంలో నెల కొల్పిన గణేష్ మండపాలను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సందర్శించారు ప్రత్యేక పూజకు హాజరైన ఎమ్మెల్యేను ఈ సందర్భంగా నిర్వాహకులు, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తన వంతు సహాయంగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనుతరం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో, ఆయు రారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం కార్యక్రమాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు ఎన్.జగదీష్ గౌడ్, ఏకె.మురుగేష్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య ,జేఏసీ వెంకన్న జి కె హనుమంతురావు, అమీనుద్దీన్ , చిన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప దేవాలయ గణపతి నవరాత్రులలో స్వామివారి లడ్డు వేలం



కర్మన్ ఘా ట్ ,మేజర్ న్యూస్ :శ్రీ హరి హర క్షేత్రం అయ్యప్పస్వామి దేవాలయం లడ్డు వేలంలో 1,11,000/- ల రూపాయలు, గణనాథుని గర్భగుడి లడ్డు వేలంలో 55,000/ - , గణనాథుని కలశము, నోట్ల దండ వేలంలో 20,116/ ల రూపాయలకు వేలంలో దక్కించుకున్న భక్తులు. సకల శుభాలకు ఆది రూపమైన వినాయకుడి చేతిలో ఉండి పూజలందుకున్న ఆ లడ్డు ను దక్కించుకుంటే మంచి జరుగుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకం.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి, ఆలయ చైర్మన్ వంగ చంద్రారెడ్డి, బ్రహ్మ శ్రీ రమణ గురుస్వామి, బిజెపి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాసరెడ్డి , 2025 సంవత్సరం దేవాలయం వినాయక ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీ కర్నాటి హరికృష్ణ గుప్త, సద్ది సందీప్ రెడ్డి, మిరియాలు అంజయ్య గుప్త, విజేశ్వర్ రెడ్డి, నిర్మలేష్ గుప్త, లంకల రమేష్ రెడ్డి, బాదం రాజేంద్రప్రసాద్, టీ. గురుమూర్తి గుప్త, లింగాల దశరథ్ గౌడ్, సూర్య ప్రకాష్ గుప్త, శివరామిరెడ్డి, జేగిని శ్రీనివాస్, జేగిని రమేష్, రఘు నందన్ రెడ్డి, గోపాల్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## కె.మాధవికి తెలుగు వర్సిటీ డాక్టరేట్



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల ఆషాఢ బోనాలకు అనేక శతాబ్దాల చరిత్రదానికి సంబంధించిన విలక్షణమైన సంస్కృతి ఉంది.దీనిపైన సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని వరంగల్లు జానపద గిరిజన విజ్ఞాన పీఠం లో పరిశోధన చేసిన కే మాధవికి విశ్వ విద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. పీఠం అధిపతి ఆచార్య భట్టు రమేష్ పర్యవేక్షణలో మాధవి పరిశోధన చేసి సమర్పించిన సిద్ధాంత వ్యాసాన్ని పరిశీలించిన మీదట డాక్టరేట్ ప్రదానం చేయనున్నట్టు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ కోట్ల హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# కోవిడ్‌ను ముందుగా అంచనా వేయొచ్చు

### డీప్ లెర్నింగ్ ఆధారిత వ్యవస్థను రూపొందించిన గీతం పరిశోధక విద్యార్థి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: కోవిడ్-19 వంటి మహమ్మారి లేదా ఉప్పెనలను అంచనా వేయడానికి డీప్ లెర్నింగ్ ఆధారిత ముందస్తు అంచనా వ్యవస్థను గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని పరిశోధక విద్యార్థి (స్కాలర్) మైదం రాజేందర్ అభివృద్ధి చేశారు. 'టైమ్ సిరీస్ ఫోర్కాస్టింగ్, డీప్ న్యూరల్ నెట్ వర్కులను ఉపయోగించి కోవిడ్-19 డేటా యొక్క విశ్లేషణాత్మక అధ్యయనాన్ని' ఆయన విజయవంతంగా పూర్తి చేసినట్టు ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గణితం, గణాంక విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. మల్లికార్జునరెడ్డి గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.ఈ పరిశోధన కోవిడ్-19 మహమ్మారి యొక్క ప్రపంచ, ప్రాంతీయ ప్రభావంపై కీలకమైన అంతర్దృష్టులను అందించడంతో పాటు ఆరోగ్య సంరక్షణ విశ్లేషణ లలో అధునాతన గణన పద్ధతుల పాత్రను ప్రముఖంగా ప్రస్తావిస్తోందన్నారు. డిసెంబరు 1, 2020 నుంచి ఫిబ్రవరి 12, 2022 వరకు ఉన్న రెండేళ్లకు పైగా సమయంలో భారతదేశం, ఫ్రాన్స్, జర్మనీ, అమెరికా, బ్రెజిల్ లతో పాటు తెలంగాణ రాష్ట్రం వంటి కొన్ని తీవ్రంగా ప్రభావితమైన ప్రాంతాలలో కోవిడ్-19 కేసు ధోరణులను ఈ పరిశోధన విశ్లేషించినట్టు ఆయన వివరించారు. గణాంక, లోతైన అభ్యాస (డీప్ లెర్నింగ్) నమూనాల మిశ్రమాన్ని ఉపయోగించడం ద్వారా ఎఆర్ఐఎంఎ, ఎమ్ఎల్పి, ఎల్ఎస్టిఎం, బిఐ - ఎల్ ఎస్టిఎం అధ్యయనం రోజువారీ కోవిడ్-19 సోకిన కేసులను ఖచ్చితత్వంతో అంచనా వేసి, అత్యుత్తమ ఖచ్చితత్వాన్ని నిర్ధారించినట్టు డాక్టర్ మల్లికార్జున్ తెలియజేశారు. డీప్ లెర్నింగ్ ఆధారిత ముందస్తు అంచనా భవిష్యత్తులో ఇటువంటి ఉప్పెనలను అంచనా వేయడానికి ఒక శక్తివంతమైన సాధనంగా ఈ పరిశోధన నిర్ధారిస్తోందన్నారు.ఈ పరిశోధనను గీతం అధ్యాపకులు ప్రొఫెసర్ బి.ఎం. నాయుడు, డాక్టర్ హర్ష్ కె.వి.ల సమక్షంలో, ఎన్ఐటీ వరంగల్ కు చెందిన ప్రొఫెసర్ వై.ఎన్. రెడ్డి బాహ్య మూల్యాంకనం చేసినట్టు తెలిపారు.

## సమాచార మంత్రిత్వ శాఖ సెంట్రల్ జోన్ రివ్యూమీటింగ్!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః తెలంగాణ, ఏపీ, మధ్యప్రదేశ్,ఛత్తీస్‌గడ్, ఒడిశా–ఈ అయిదు రాష్ట్రాల సెంట్రల్ జోన్ సమావేశం జరిగింది.ప్రిన్సిపల్ కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ అకౌంట్స్ అశోక్‌కుమార్, ఐపీ టీఏఎఫ్ఎస్ చిక్కడపల్లి తెలంగాణ సర్కిల్ సమావేశాన్ని పర్యవేక్షించారు.భారత ప్రభుత్వం సమాచార మంత్రిత్వ శాఖ సెంట్రల్ జోన్ రివ్యూమీటింగ్ జరిగింది. భారతీయ పోస్టల్, టెలికాం అకౌంట్స్ ఫైనాన్స్ సర్వీసెస్ కు చెందిన చందనాగుప్త,కంట్రోల్‌జనరల్ ఆఫ్ కమ్యూనికేషన్ అకౌంట్స్( న్యూఢిల్లీ ) చే నగరంలో ఈ సమావేశం జరిగింది.ఈ జోన్‌లో ఏపీ, తెలంగాణ, మధ్యప్రదేశ్,ఛత్తీస్‌గఢ్,ఒడిస్సా సర్కిల్స్ సర్కిల్ కంట్రోలర్స్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. గ్రామసమృద్ధి,డిజిటల్ భారత్ గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. టెలీ ఎడ్యుకేషన్, టెలీ హెల్త్ సేవలకు లభించే సబ్సిడీలుపై చర్చ జరిగింది. టెలీ డెన్సిటీ,ఏపీ ,తెలంగాణలో 95శాతం ఉందని, సబ్‌స్క్రైబర్స్ 8.24కోట్లు ఉందని తెలిపారు. 2024–25 రూ.4149.27కోట్లు(తెలంగాణ), ఆంధ్రప్రదేశ్992. 12కోట్లు ఆదాయం వచ్చిందని తెలిపారు. 39541పెన్సనర్లు,డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపులు, పెన్సన్ అదాలత్ల ద్వారా మద్దుతు. జాతీయ వృద్ధుల దినోత్సవం రోజు పెన్సనర్లను సత్కరించడం జరిగింది.

## వాయుశక్తి నగర్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గణేష్ లడ్డూ రూ 1,55116

- లడ్డూను దక్కించుకున్న చికోటి మల్లిఖార్జున్
- పాటదారునికి లడ్డూ అందజేస్తున్న డాక్టర్ కుడికాల ప్రేమ్‌కిషోర్



దమ్మాయిగూడ, మేజర్ న్యూస్ః దమ్మాయిగుడ మున్సిపల్ వాయుశక్తి నగర్‌లోని శ్రీశ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో కొలువుదీరిన గణపతి లడ్డూను గురువారం వేలం వేశారు. ఈవేలం పాటలో లడ్డూను దక్కించుకునేందుకు భక్తులు పోటాపోటిగా పాల్గోన్నారు. వేయగా అల్వాల్‌కు చెందిన రైస్‌మిల్ అధినేత చికోటి మల్లిఖార్జున్ రూ. 1,55116కు సొంతం చేసుకున్నారు. ఆలయ ఫౌండర్ డాక్టర్ కుడికాల ప్రేమ్‌కిషోర్ చేతుల మీదుగా పాటదారునికి లడ్డూ అందజేశారు. గత సంవత్సరం కంటే రెండింతలు రేటుతో లంబోదరుడి లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం ఆలయ ఫౌండర్ డాక్టర్ కుడికాల స్వాతి ప్రేమ్‌కిషోర్ ఆధ్వర్యంలో సుమారు 2వేల పైగా భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## విఘ్నేశ్వరుడికి ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : వినాయక చవితి నవరాత్రి వేడుకల్లో భాగంగా బుధవారం శేరిలింగంపల్లిలోని పలు డివిజన్ లలో హాఫీజ్ పేట్ డివిజన్, చందానగర్ డివిజన్ పరిధిలోని సురక్ష ఎనక్లేవ్ కాలనీలో కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి,టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ లతో , మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ , సాయి నగర్, హరిజన బస్తీ, ఇజ్జత్ నగర్, బిక్షపతి నగర్, కృష్ణ కాలనీ, ఆదిత్య నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలలో కాలనీ అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు ఏర్పాటు చేసిన గణేష్ మండపాలలో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ,భక్తులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## 5 లక్షల 25 వేల రూపాయలు పలికిన ఐకానిక్ రియాలిటీ ప్రాపర్టీస్ వారి గణనాధుడి లడ్డూ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎల్బీనగర్‌లోని ఐకానిక్ రియాలిటీ ప్రాపర్టీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద లడ్డూ వేలం పాట పోటా పోటీ గా జరిగింది. ఈ వేలం పాటలో ఐదు లక్షల 25 వేల రూపాయలకు స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని మధు చామకూర ముదిరాజ్ కైవసం చేసుకున్నారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పల్లె శ్రీనివాస్‌గౌడ్, ఎండి సుధీర్‌కుమార్‌లు విజేతను శాలువాతో సత్కరించి స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ పల్లె శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తమ కార్యాలయంలో ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుపుకుంటామని తెలిపారు. సామాన్య, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆలేరులో ఐకానిక్ రియాలిటీ ప్రాపర్టీస్ వెంచర్‌ను ఏర్పాటు చేశామన్నారు. అందరి ఆదరణ, అభిమానాలతో సక్సెస్ ఫుల్‌గా ముందుకు వెలుతున్నామని ఆయన పేర్కొన్నారు. అనంతరం తొమ్మిది రోజులు నిత్య పూజలందుకున్న గణనాధుని కోలాహలంగా నిమజ్జనానికి తరలించారు. కార్యక్రమంలో మార్కెటింగ్ టీమ్ పాల్గొన్నారు.

### వైభవంగా ప్రశాంత్‌నగర్ గణేష్ ఉత్సవ కమిటి గణనాధుని ఉత్సవాలు

–ప్రతి రోజు ప్రత్యేక కార్యక్రమాలు – ప్రసాద వితరణ –గణనాధుని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన లక్ష్య స్కూల్స్ చైర్మన్ కార్తీక్ సోమవరపు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ గణేష్ ఉత్సవ కమిటి వారి గణనాధుని నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తు, విశేషంగా విచ్చేస్తున్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఉత్వసాలలో భాగంగా గురువారం లక్ష్య స్కూల్స్ చైర్మన్ సోమవరపు కార్తీక్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు చైర్మన్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి అధ్యక్షులు నేలపాటి రామారావు, కార్యదర్శి లగ్గోని శ్రీధర్‌గౌడ్, గౌరవ సభ్యులు బాలాజీనాద్, కరుణాకర్‌రెడ్డి, గణేష్ ఉత్సవ కమిటి కోశాధికారి వై. అశోక్‌కుమార్‌గౌడ్, కె. రవికాంత్, యువిఎన్ బాబు, కె. శ్రీనివాస్‌రావు, దామోదర్‌రెడ్డి, జి.ఎస్.ఆర్ మూర్తి, కె. కిరణ్‌కుమార్‌గౌడ్, సిహెచ్. జానకిరామ్, జి. మాధవరావు, ఎల్. ప్రశాంత్, కె. రాముగుప్తా, జయసింహగౌడ్, ఎస్. హర్షిత్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

### ఛత్రపతి శివాజీ క్రాంతి సంఘ్ గణనాధుడికి సంజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం లోని రామగిరి క్షేత్రం రామాలయం ప్రాంగణంలో ఛత్రపతి శివాజీ క్రాంతి సంఘ్ అధ్యక్షుడు చింతల రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడిని గురువారం స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సంజయ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం చింతల రవికుమార్ ఆధ్వర్యంలో గణనాధుడి నవరాత్రి ఉత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతాయని, భక్తి శ్రద్ధలతో, శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహిస్తున్న ఛత్రపతి శివాజీ క్రాంతి సంఘ్ ప్రతినిధులు అభినందనీయులన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. సంతోష్‌కుమార్, కె. కిషోర్‌కుమార్, ఎం. వంశీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలను దర్శించుకున్న బీజేపీ నాయకులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: వినాయక చవితి నవరాత్రి పూజలలో భాగంగా గురువారం రోజున సీతాఫలమండి డివిజన్‌లోని బ్రాహ్మణ బస్తీ, ఇందిరా నగర్ రోడ్ నెం.5, ఉప్పరబస్తీ తదితర ప్రాంతాలలో పూజలు నిర్వహించి అన్నదానాలలో పాల్గొన్న స్వరూప గౌడ్. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్, డాక్టర్ ప్రహల్లాద్, ఎన్.ఎస్. అజయ్ కుమార్, కనకట్ల హరి, కాచం రాము, మల్లికార్జున్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.







సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండిలోని గణపతి మండపాలను దర్శించుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగులూరి సాయిబాబా.

## గణనాథునికి ప్రత్యేక పూజలు చేసిన మాగంటి దిశిర



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: గణపతి నవరాత్రుల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ యువ నాయకురాలు మాగంటి దిశిర పలు గణపతి మండపాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని శ్రీనగర్ కాలనీ డివిజన్ ఎల్లారెడ్డి గూడ ఆర్బీఐ క్వార్టర్స్‌లో శ్రీ వాల్మీకి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణనాథుని పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాగంటి దిశిర మాట్లాడుతూ గణపతి నవరాత్రులను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఆది దేవుని కృపతో సర్వ విఘ్నాలు తొలగి, కోరుకున్న ప్రతి పనిలో విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆ దేవుణ్ణి కోరుకున్నానన్నారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు మాగంటి దిశిరను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు, పార్టీ నేతలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### గణపతి లడ్డూను రూ. 1,90,000లకు కైవసం చేసుకున్న మిర్యాల ప్రీతమ్



చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ లోని రాజీవ్ నగర్ కాలనీ శ్రీ గంగమ్మ తల్లి దేవాలయంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద శ్రీ గంగమ్మ తల్లి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో స్వామి వారి లడ్డూ వేలం కార్యక్రమం జరిగింది. వేలంపాటలో రూ.1,90,000కు మిర్యాల ప్రీతమ్ తన కుమార్తె మిరియాల నిహీరా పేరుమీద కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు భారత్ ఐకాన్ పురస్కారాల ప్రదానం!



ముషీరాబాద్ మేజర్ న్యూస్:డాక్టర్ కోదాటి అరుణ శ్రీమతి పి. వి. లక్ష్మీ...లకు పురస్కారాల ప్రదానం నేడు... శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ,( ఉపాధ్యాయ దినోత్సవం) సందర్భంగా... శిఖరం ఆర్ట్స్ థియేటర్స్ , భారత్ ఐకాన్ / ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు ప్రకటించడం జరిగినది, సాహిత్య సాంస్కృతిక రంగాలలో విశేషమైన కృషి చేస్తూ రచయిత గుర్తింపు తెచ్చుకున్న ఉత్తమ ఉపాధ్యాయిని డాక్టర్ కోదాడ అరుణ... మరియు వ్యాపార రంగం మరియు సంగీత రంగంలో దినాభివృద్ధిగా వెలుగొందితు వావ్ మ్యూజిక్ అధినేత గా బహు గల గాయనిగా కల్చరల్ యాక్టివిటీస్ లో పాల్గొంటూ తనదైన ముద్ర వేసుకో ని సంగీత సామ్రాజ్యంలో ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరుచుకున్నారు, మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్న ... భారత నారీ శక్తి ఇంకా పురుష అహంకారానికి గురవుతున్నారు, శిఖరం ఆర్ట్స్ అధినేత కృష్ణ గారు సమాజంలోని శ్రీ శక్తిని గుర్తిస్తూ వారిని ప్రోత్సహిస్తూ శిఖరం ఆర్ట్స్ థియేటర్ ద్వారా పురస్కారా లను ప్రకటించడం, ఆయన స్త్రీల పట్ల గౌరవాన్ని నిదర్శనము, పురుషులలో పుణ్య పురుషులు వేరు అనటంలో అతిశయోక్తి లేదు, ఇలా నారి శక్తిని ప్రోత్సహిస్తూ వారి తో పాటు పురస్కారాలు అనుకుంటున్న శ్రీ మూర్తులు శ్రీమతి రాగరంజిని మరియు విజయ చౌదరి ఇతర అవార్డు గ్రహీతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసినారు, ఈ కార్యక్రమం. నేడు.. త్యాగ రాజగాన సభ నందు కార్యక్రమం సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు జరుగును అని ప్రముఖ సామాజికవేత్త సీఎస్సీసీ కోర్టు హైదరాబాద్, తెలంగాణ, సీనియర్ సూపర్డెంట్ అంజనీ కుమారి ఓ ప్రకటనలో తెలుపారు.

### తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్ట్ కమిటీలో ముస్లిం బ్యూరోక్రాట్, మైనారిటీ ప్రతినిధులకి చోటు ఇవ్వాలని ఏఐఎంఈఎస్ డిమాండ్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్:బీ విద్యా రంగంలో ఐదు దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఆల్ ఇండియా ముస్లిం ఎడ్యుకేషనల్ సొసైటీ యూనిట్తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఆల్ ఇండియా ముస్లిం ఎడ్యుకేషనల్ సొసైటీ అడ్వకేట్, జనరల్ సెక్రటరీ ఎం.ఎస్. ఫారూక్ మాట్లాడుతూ తాజాగా ఏర్పాటు చేసిన తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ డ్రాఫ్ట్ కమిటీ లో మైనారిటీ విద్యాసంస్థల ప్రతినిధులు, ముస్లిం ఐఏఎస్ అధికారి లు లేకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. సమాజ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ ఎం.ఎస్. ఫారూక్ వెల్లడిస్తూ, రాష్ట్రంలో ముస్లిం జనాభా 12.7% ఉండగా, 1,500కి పైగా పాఠశాలలు, 100కి పైగా కళాశాలలు ముస్లిం మైనారిటీలు నడుపుతున్నారని తెలిపారు. "ఇలాంటి కీలక కమిటీలలో మైనారిటీ ప్రతినిధ్యం లేకపోవడం వల్ల, సమగ్ర విద్యా విధాన రూపకల్పన జరగదు" అని అన్నారు. సూచనలు: మైనారిటీ సంస్థలను డిజిటల్ ట్రాన్స్ఫార్మేషన్, కొత్త ఉద్యోగావకాశాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం, పాఠశాల, ఉన్నత, సాంకేతిక, వృత్తి, నైపుణ్య మరియు ప్రొఫెషనల్ విద్యా రంగాలలో సంస్కరణలు ప్రతిపాదించడం, సమానత్వం, నాణ్యత, అందుబాటు కల్పించడానికి సమగ్ర చర్యలు చేపట్టడం.అదే విధంగా, టీప్ డ్రాఫ్ట్ కమిటీ లో ముస్లిం ఐఏఎస్ అధికారిని నియమించాలనీ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. ఈ ప్రతినిధ్యం ద్వారా సమాజం లో నమ్మకం పెరుగుతుందని, విధానానికి సమగ్రత వస్తుందని పేర్కొంది. ప్రభుత్వం మరియు మైనారిటీ విద్యాసంస్థల మధ్య ఎల్లప్పుడూ వంతెనగా పనిచేసింది %గాూ×వీజుూ%. మా భాగస్వామ్యం ఉంటే రాష్ట్రానికి సమగ్ర, సమాన విద్యా విధానం తీసుకురావడం సాధ్యమవుతుంది" అని అడ్వకేట్ ఫారూక్ తెలిపారు.

# ఆశీర్వాదం!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :హరి వాసర, ద్వాదశి సందర్భంగా ఉత్తరాది మఠం లో పీఠాధిపతి శ్రీ శ్రీ మధ్వాచార్య సత్యాత్మ తీర్థుల స్వాముల వారి ఆశీస్సులు తీసుకుంటున్న బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు, జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతా మూర్తి, మఠం ఆచార్యులు శ్రీ శశి ఆచార్య, శ్రీ శ్రీనివాస్ యాదగిర్కర్



ఫతేనగర్ డివిజన్ లో అల్విన్ సొసైటీ శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని టీపీసీసీ ప్రోటోకాల్ కార్యదర్శి సూరజ్ తివారి, కాంటెస్టెండ్ కార్పొరేటర్ కే రాజు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం రాము, ప్రధాన కార్యదర్శి కే క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత : కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : భారతదేశంలో గుర్తింపు పొందిన విద్యావేత్త, రాజకీయ వేత్త, తత్వవేత్త, రాజ నీతిజ్ఞుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ అని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ రిక్షా పుల్లర్స్ కాలనీ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల పాత్రను స్మరించుకుంటూ, సమాజ భవిష్యత్తు నిర్మాణంలో వారు చేస్తున్న సేవలను కొనియాడారు. విద్య మాత్రమే కాదు, విలువలు, క్రమశిక్షణ, దేశభక్తి వంటి గొప్ప గుణాలను విద్యార్థుల్లో నాటేది ఉపాధ్యాయులేనని అన్నారు. ఉపాధ్యాయుల కృషి వల్లనే సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. ఉపాధ్యాయులకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మరొక్కసారి ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక వందనాలు తెలియజేశారు. భారతదేశానికి మొదటి ఉప రాష్ట్రపతిగా తర్వాత భారతదేశానికి రెండో రాష్ట్రపతిగా పనిచేశారన్నారు. ఆయన అత్యంత ప్రభావంతమైన విశిష్టమైన పండితులలో ఒకరిగా పరిగణించబడ్డారని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు ఇందిరతో కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూకట్ పల్లి లో చదువుకున్న మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు సహా విద్యార్థులతో కలిసి రిక్షా పుల్లర్స్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా ఉన్న ఇందిరను ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి పాల్గొని ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో రవీందర్, నరసింహ సర్, సంధ్యరాణి, గోపిక, చంద్ర రాణి, అఫ్సారా , సహ విద్యార్థులు రాజేందర్ ,శ్రీనివాస్ , నరేష్, వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫెర్నాండెజ్ హాస్పిటల్‌లో తొలి 'బేబీ స్పా' ప్రారంభం



అమీర్ పేట,మేజర్ న్యూస్: కుటుంబ-కేంద్రీకృత సంరక్షణకు ప్రసిద్ధి చెందిన ఫెర్నాండెజ్ హాస్పిటల్ తమ ఆసుపత్రి ప్రాంగణంలోనే మొట్టమొదటి 'బేబీ స్పా'ను ప్రారంభించింది.ఈ స్పాను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన (ఐఏఎస్) ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫెర్నాండెజ్ బేబీ స్పా అనేది సైన్స్, ఆవిష్కరణ,కరుణల అద్భుతమైన సమ్మిళితమ అన్నారు.ఇది శిశువులు, తల్లిదండ్రుల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి ఒక గొప్ప వేదికగా నిలుస్తోందన్నారు.ఇలాంటి సేవలు ప్రజారోగ్య వ్యవస్థను మరింత మెరుగుపరుస్తాయని పేర్కొన్నారు.ఫెర్నాండెజ్ ఫౌండేషన్ చైర్పర్సన్ డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్ మాట్లాడుతూ ఈ బేబీ స్పా ప్రారంభం తమకు ఒక కొత్త అధ్యాయం అన్నారు.ఇది శిశువుల శారీరక,మానసిక శ్రేయస్సుకు దోహదపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆసుపత్రులు కుటుంబాలను ఎలా చూసుకోవాలనే విషయంలో తమ బేబీ స్పా ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పగలదని నమ్ముతున్నామన్నారు.ఈ స్పా ఇప్పటికే కొత్త తల్లిదండ్రులు,పిల్లల వైద్య నిపుణుల నుంచి మంచి ఆదరణ పొందుతోందని వివరించారు.ఫెర్నాండెజ్ హాస్పిటల్ పర్యావరణ వ్యవస్థలో బేబీ స్పా ఒక ముఖ్యమైన భాగంగా మారిందన్నారు.ఇక్కడ ప్రతి సెషన్‌కు ముందు శిశువులను పరీక్షించడం,యువి-స్టెరిలైజ్ ఆర్ఓ-ఫిల్టర్ చేసిన నీటిని ఉపయోగించడం,సర్టిఫైడ్ ఫిజియోథెరపిస్టుల పర్యవేక్షణలో సేవలు అందించడం వంటివి తల్లిదండ్రులకు భరోసా ఇస్తాయన్నారు.ఫెర్నాండెజ్ స్టార్క్ హోమ్‌లో ఏర్పాటు చేసిన ఈ బేబీ స్పా 6 వారాల నుంచి 9 నెలల వయస్సు గల శిశువుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిందని వెల్లడించారు.ఇది శిశువుల అభివృద్ధికి తోడ్పడటానికి హైడ్రోథెరపీ, బేబీ మసాజ్, ఇంద్రియాల ఉద్దీపన వంటి సేవలను అందిస్తుందని,ఇవన్నీ ప్రత్యేక నిపుణుల పర్యవేక్షణలో జరుగుతాయని తెలియజేశారు.

# లులు మాల్‌లో ఓనం సంబరాలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లిలోని లులు మాల్ లో ఓనం సంబరాలు జరుగుతున్నాయి. రెండు రోజుల పాటు ఈ సంబరాలు నిర్వహిస్తున్నట్లు మాల్ రీజినల్ మేనేజర్ మహ్మద్ షరీఫ్ తెలిపారు. ఇందులో భాగంగా గురువారం పూల రంగోలి నిర్వహించారు. ఈ పోటీల్లో కస్టమర్లతోపాటు మాల్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. శుక్రవారం వడంవాలి (టగ్ ఆఫ్ వార్), మావెలి మీట్ అండ్ గ్రీట్, సింగారి మేళం ఉంటుందని, ఇది ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని మాల్ మేనేజర్ ఎడిల్ అరసన్ పేర్కొన్నారు. సందర్శకులకు ఉచిత ప్రవేశం ఉంటుందని, మాల్ కి వచ్చి ఓనం సంబరాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఓనం సందర్భంగా హైపర్ మార్కెట్ లో ఏర్పాటు చేసిన పాయసం మేళ లో వివిధ రకాల పాయసం వంటకాలు అందుబాటులో ఉంచారు. ఇది ఈ నెల 7 వరకు కొనసాగుతుంది అని తెలిపారు.

# పికిల్‌బాల్ అభివృద్ధికి కృషి చేస్తా

**- బ్యాడ్మింటన్ దిగ్గజం, ఒలింపిక్ పతక విజేత సైనా నెహ్వాల్**

**- హెచ్.పీ.ఎల్ కీర్తి వారియర్స్ జట్టు సహ యజమానిగా సైనా నెహ్వాల్**




హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : గ్రామీణ స్థాయిలో పికిల్‌బాల్‌ను అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని బ్యాడ్మింటన్ దిగ్గజం, ఒలింపిక్ పతక విజేత సైనా నెహ్వాల్ పేర్కొన్నారు. తన దృష్టిలో క్రీడ అంటే కేవలం ఆటలు మాత్రమే కాదు, క్రీడ ఒకరి జీవితాన్ని పూర్తిగా మార్చివేసే శక్తిని కలిగి ఉంటుందన్నారు. చాలా సంవత్సరాల క్రితం బ్యాడ్మింటన్ భారత దేశంలో ఏ స్థాయిలో ఉందో, పికిల్‌బాల్ ఇప్పుడు అదే దశలో ఉందన్నారు. అక్టోబర్ లో ప్రారంభం కానున్న హైదరాబాద్ పికిల్‌బాల్ లీగ్(హెచ్.పీ.ఎల్)లోని 'కీర్తి వారియర్స్' జట్టుకు సహ యజమానిగా సైనా నెహ్వాల్ చేరినట్లు కీర్తి ఎస్టేట్స్ ప్రతినిధి కీర్తి రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ హెచ్.పీ.ఎల్ లో మొత్తం ఎనిమిది ఫ్రాంచైజ్ జట్లు ఉంటాయని, అక్టోబర్ 10 నుండి నవంబర్ 28 వరకు ప్రతి శుక్రవారం రాత్రి మ్యాచ్‌లు జరుగుతాయని తెలిపారు. సెంటర్ కోర్ట్ స్పోర్ట్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ప్రతినిధి విక్రాంత్ కందిమల్లా మాట్లాడుతూ పికిల్‌బాల్ ద్వారా సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకు రావడానికి ఇది ఒక మార్గం అన్నారు.

### ప్రీ ప్రైమరీ టీచర్ పోస్టులకు దరఖాసులకు ఆహ్వానం

మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు 4): రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం మహేశ్వరం మండలంలో 5 ప్రీ ప్రైమరీ టీచర్, ఆయాల పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని మండల విద్యాధికారి కస్నా నాయక్ అన్నారు. గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరం మండలంలో మహేశ్వరం పిఎస్,మన్సాన్ పల్లి యుపిఎస్, అమీర్‌పేట్ పిఎస్, నాగిరెడ్డి పల్లి పిఎస్ మాణ్యికమ్మగూడ యుపిఎస్‌లలో ప్రీ ప్రైమరీ టీచరు పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తులకు చివరి తేది ఈ నెల 6 వరకు .ప్రీ ప్రైమరీ టీచర్ల అర్హత బి.ఎడ్ లేదా టీటీసి లేదా ఇంటర్మీడియేట్ కలిగియుండాలి. జీతము 8000. వయస్సు 18 సంవత్సరాల నుండి 60 లోపు, ★ 5 ఆయాలు పోస్టులు ఆహ్వానం ★అర్హత 7వ తరగతి , వయస్సు 18 నుండి 50 సంవత్సరాలు కలిగియుండాలి.

**IN THE COURT OF THE HON'BLE III JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT:: HYDERABAD**

**O.S.No. 2448 OF 2025**

**BETWEEN:**

M.YESHODA & OTHERS **...PLAINTIFFS**

**AND**

THE THASILDHAR & Others **...DEFENDANTS**

To
All concerned,

Whereas the above named Plaintiffs has made application for Declaration of Legal Heir to this Court the defendant No.2 are hereby wanted to appear in this in person or by a pleader duly instructed on the 24th day of September 2025 at 10.30 O'Clock in the forenoon to Show Cause of against the Application if any, failing which the said Application will be heard and determined ex-parte.

**By order Hon'ble Court**
**Sd/- B.Bhuvaneshwari Devi**
**Srikanth Chary K.M.M.A**
**N.Rajashekar**
**Shree Madhavi.K**
Advocate & Associates
# 2-2-880, Amberpet
Hyderabad-500013.
**Phone: 9866224227**

## మంచితనానికి నిలువెత్తు రూపం మూల రాజ్ కుమార్ గౌడ్ అని పలువురు నేతలు స్మరించుకున్నారు





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వియ్యంకుడు మూల రాజ్ కుమార్ గౌడ్ దశదిన కర్మను నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ గౌడ్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ గౌడ్ పై ప్రత్యేకంగా రూపొందించిన వీడియోలు చూసి ప్రతి ఒక్కరు రాజ్ కుమార్ గౌడ్ తో తమకు ఉన్న అనుబంధాలను గుర్తు చెలుకుంటూ భావోద్వేగాలకు లోనయ్యారు. రాజ్ కుమార్ గౌడ్ కుటుంబ సభ్యులు, మిత్రులు, బంధువులను ఎట్లున్నారు అంటూ పలకరించినట్లు ఏఐ టెక్నాలజీతో రూపొందించిన వీడియో కంట నీరు తెప్పించింది. కడప జిల్లా మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, దేవేందర్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, దానం నాగేందర్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ ఎంపీ లు బూర నర్సయ్య గౌడ్, రావుల చంద్ర శేఖర్ రెడ్డి, అంజన్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ లు ఎగ్గే మల్లేశం, ఎంఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ లు శంకర్ యాదవ్, మహేశ్వరి, హేమలత, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ లు దేవి ప్రసాద్, దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, గజ్జెల నగేష్, పల్లె రవి కుమార్ గౌడ్, పలు పార్టీల నాయకులు రాజ్ కుమార్ గౌడ్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్ కుమార్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

## నిమజ్జన సమయంలో జాగ్రత్తలను పాటించాలి

**-వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్**



అమీర్ పేట,మేజర్ న్యూస్: వినాయక నిమజ్జన సమయంలో మండపాల నిర్వాహకులు తగిన జాగ్రత్తలను పాటించాలని వెస్ట్ జోన్ డీసీ విజయ్ కుమార్ సూచించారు.అమీర్ పేట డివిజన్ పరిధిలోని శ్రీ వీర హనుమాన్ నవ యువక సేవాదళం,బల్కంపేట సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఆయన గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా నిర్వాహకులతో మాట్లాడుతూ నిమజ్జన ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.విద్యుత్ తీగల వద్ద జాగ్రత్తగా ఉండాలని,విగ్రహాన్ని తరలించేటప్పుడు ఎటువంటి ప్రమాదం జరగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు.ఉత్సవ ఊరేగింపుల్లో డీజేలపై నిషేధం ఉందని..అందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసుకోవాలన్నారు.పోలీసులతో నిత్యం సమన్వయం చేసుకోవాలని తెలియజేశారు. మద్యం,మత్తు పదార్థాలను సేవించి వినాయక నిమజ్జనోత్సవాన్ని అపవిత్రం చేయొద్దని కోరారు. ఆనందోత్సాహాల నడుమ గణనాథుడిని గంగమ్మ ఒడికి చేర్చి స్వామివారి ఆశీస్సులు పొందాలన్నారు. సంప్రదాయాలను అపహాస్యం చేసేలా వ్యవహరించి నవ్వులపాలు కావొద్దని స్పష్టం చేశారు.అనంతరం బల్కంపేట సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి శంకర్ గౌడ్ డీసీపీని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు గోవర్ధన్, రాఘవేంద్ర, రామారావు, ఎస్ఆర్ నగర్ సీఐ శ్రీనాథ్ రెడ్డి,డీఐ శ్రీకాంత్,ఎస్ఐ మధుసూదన్,పోలీసు సిబ్బంది,బల్కంపేట సంక్షేమ సంఘం సభ్యులు ఎం.హన్మంత రావు,ప్రభు గౌడ్,వనం శ్రీనివాస్,రజినీకాంత్, రాజు గౌడ్,గిరి యాదవ్,కొమ్ము రవి,నవీన్ రాజ్,నరసింహ,శ్రీనివాస్ యాదవ్,భిక్షపతి ,మధు యాదవ్,రవి గౌలికర్ తదితరులున్నారు.

## విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి




గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాలను దర్శించుకున్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, శాంతి, శ్రేయస్సు కలగాలని కోరుకున్నారు. గణేశ నవరాత్రి వేడుకలు సంప్రదాయాలకు ప్రతీకగా, సమాజంలో ఐక్యత, స్నేహభావాలను పెంపొందించే వేదికలని పేర్కొన్నారు.హిందూ బంధువులందరికీ ఏకతాటిపైకి తీసుకొచ్చిన ఉత్సవం వినాయక చవితి అన్నారు. గణేశ నవరాత్రి వేడుకలు చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అందరినీ ఒక చోట చేర్చి సాంప్రదాయ పర్వదినాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. గణేశ ఉత్సవాల ద్వారా పర్యావరణ పరిరక్షణకు,సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలే కాకుండా సాంస్కృతిక ఐక్యతకు ప్రతీకలని గంగాధర్ రెడ్డి గారు అన్నారు. యువత గణేశ మండపాల ద్వారా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.గణనాథుడి ఆశీస్సులతో గచ్చిబౌలి డివిజన్ ప్రజలు అభివృద్ధి, శ్రేయస్సు సాధించాలని కోరుకున్నారు.ఈ స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,స్థానిక నేతలు,భక్తులు,మహిళలు, పిల్లలు,కాలనీ వాసులు,కార్యకర్తలు,గణేష్ మండపాల నిర్వహకులు,గణేశ భక్తులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విఘ్నేశ్వర సేవలో అంజన్‌కుమార్ యాదవ్



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. డివిజన్ పరిధిలోని సారధినగర్‌లో కొలువు దీరిన వినాయక మండపంలో టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజి ఎంపి అంజన్ కుమార్ యాదవ్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహక కమిటీ సభ్యులు శంకర్ రావు, కోటేశ్వరరావు, వెంకట్ రెడ్డి, రాజ ఎంపిని శాలువాతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బీజేపి ప్రభుత్వ పెద్దల సూచనల మేరకు ఇక్కడ ఓట్ చోర్‌కు పాల్పడే అవకాశం ఉన్నట్లు మన నాయకులు రాహుల్ గాంధీ గ్రహించారు. వారు చేసిన సూచనలను పాటిస్తు బూత్ స్థాయిలో ఓటర్ల నమోదుపై దృష్టి పెట్టాలని కాంగ్రేస్ పార్టీ నేతలకు, కార్యకర్తలకు దిశనిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు మోసిన్ ఖురేషి , ఎర్రకృష్ణ కుమార్, మహ్మద్ ఖాజా పాష , రాజశేఖర్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సుశీల్ కుమార్ షిండేకి జన్మదిన శుభాకాంక్షలు : డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : మాజీ ముఖ్య మంత్రి సుశీల్‌కుమార్ షిండే జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పివి రవిశేఖర్ రెడ్డి గురువారం హైదరాబాద్ నుండి బయలుదేరి న్యూ ఢిల్లీలోని రాజేష్ పైలట్‌మార్గ్ రవీంద్రనగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా, లోక్‌సభ సభాపతిగా ఎనలేని సేవలందించారని డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి అన్నారు. ప్రజల మనిషిగా గుర్తింపు పొందారన్నారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జన ఉత్సవాలు





దుండిగల్ మేజర్ న్యూస్ :కుత్బుల్లపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లో గురువారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో తన కార్యాలయంలో గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాని ఎమెల్సీ, ఏమ్మెల్యేలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ మునిసిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, తాజా మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య

www.suryaa.com

హెల్పర్స్ కావలెను

ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్ మెషన్ సెక్షన్‌లో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను

ఆసక్తి గల అభ్యర్థులు 9494662279 / 7382070613 నంబర్లను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

సూర్య
www.suryaa.com



# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం



చందానగర్,మేజర్ న్యూస్ : జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి జ్యోతి ప్రదీపనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య మీనా హరిహరన్ (పూర్వ అధ్యక్షులు, సెంటర్ ఫర్ హెల్త్ సైకాలజీ, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్) హాజరై శేరిలింగంపల్లి మండల పరిధిలో గల ప్రభుత్వ డిగ్రీ, జూనియర్, గురుకుల కళాశాలల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత , ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న 35 మంది అధ్యాపకులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను (శాలువ, జ్ఞాపిక, పగడి, తాంబూలం) వేదమంత్రాల నడుమ సాంప్రదాయ బద్దంగా ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం బిల్డర్ మరియు సోషల్ వర్కర్ అయిన తూనిక రాఘవేంద్రరావు గారి సౌజన్యంతో నిర్వహించడం జరిగింది. తదనంతరం ఆచార్య మీనా హరిహరన్ గారు మాట్లాడుతూ " ఈ సమాజంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తి అధ్యాపక వృత్తి" అని అన్నారు. " అందుకే జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాతి స్థానం గురువుదే అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, మండల విద్యాధికారి వెంకటయ్య , గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాములు , బసవలింగం, తాజ్ బాబు, వసుంధర, అధ్యాపకులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విజయలక్ష్మి, అమ్మయ్య చౌదరి, వాణి సాంబశివరావు, %+. ఎ%. రావు, శివరామకృష్ణ, బాలాజీ, విష్ణు ప్రసాద్, ఖాదర్ మొయినుద్దీన్, సత్యవాణి, వరలక్ష్మి, దుర్గ పాల్గొన్నారు.

# కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి రాస్తారోకో, వంటావార్పు కార్యక్రమంతో దిగొచ్చిన అధికారులు

- సాగర్ కాంప్లెక్స్ నుంచి హరిహరపురం వరకు ఉన్న డ్రైనేజీ సమస్య ప్రాంతం పరిశీలన
- త్వరలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి పనులు ప్రారంభిస్తామన్న అధికారులు

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సాగర్ హౌజింగ్ కాంప్లెక్స్ నుంచి హరిహరపురం కాలనీ వరకు ఉన్న డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి చేసిన రస్తారోకో, జలమండలి కార్యాలయంలో నిర్వహించిన వంటా వార్పు కార్యక్రమానికి దిగొచ్చిన అధికారులు గురువారం సాగర్ కాంప్లెక్స్లోని కల్వర్ట్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి ఇఇ రమేష్బాబు మాట్లాడుతూ సమస్య శాశ్వత పరిష్కారమయ్యే విధంగా ప్రణాళిక ఏర్పాటు చేయించడం జరిగిందని త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనులు ప్రారంభించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని కోరారు. అనంతరం గుర్రంగూడ లోని అటవీ శాఖ కార్యాలయంలో అటవీ శాఖ ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్రెడ్డితో సమావేశం ఏర్పాటు చేసి అటవీ శాఖ అధికారులు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్రెడ్డి, మాజీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, జలమండలి సిజిఎం నాగేందర్, జిఎమ్ బాలరాంరాజ, మహేందర్, వనస్థలిపురం సిఐ మహేష్గౌడ్, ఎస్ఐ రవినాయక్, డిజిఎం రాజ్గోపాల్, రవీంద్రనాద్వర్మ, మేనేజర్ సిరివెన్నెల, సత్యనారాయణ, ఎఇ కార్తీక్, కాలనీ సంక్షేమ సంఘాల సభ్యులు, కాలనీల వాసులు పాల్గొన్నారు.



# నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్

హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ పెద్ద చెరువు ప్రాంగణంలో వినాయక నిమజ్జనానికి చేస్తున్న ఏర్పాట్లను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుకొలను ప్రాంగణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. పోలీసు, జిహెచ్ఎంసి అధికారుల సహకారంతో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులు కూడా సులభంగా నిమజ్జనం చేసే విధంగా ప్రత్యేక పద్ధతిలో మెట్లు, భారీ కేడ్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తాగునీటి సౌకర్యం, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడేందుకు ప్రథమ చికిత్స సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు నాంపల్లి రాజేశ్వర్, గుండె కిరణ్ కుమార్, జవాన్ శ్రీనివాసరావు, ఎస్ ఎఫ్ ఏ లు తదితరులు పాల్గొన్నారు.

# వీరన్నగుట్ట రామాలయం వద్ద లడ్డు వేలం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వీరన్నగుట్ట శిర్డీసాయి నగర్ కాలనీ సీతారామాంజనేయ స్వామి ఆలయం వద్ద ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఉన్న గణేశ్ లడ్డూ వేలంపాటలో రూ.38 వేలు పలికింది. గురువారం వేలం పాట నిర్వహించగా, అంతకుముందు నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిమజ్జన ర్యాలీలో యువకులు నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో కాలనీ వాసులు వెంకన్న, ఎల్లస్వామి, వెంకట్రావు, సత్తయ్య, కేకే ఎల్ గౌడ్, శ్రీనివాస్, మధు, కుమార్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో సి.పి. సి.వి. ఆనంద్





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరంలోని అన్ని జోన్లలో జోన్ల వారిగా పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించానని, ఏలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులందరికి సూచించడం జరిగిందన్నారు. హైదరాబాద్లోని కొన్ని ప్రాంతాల్లో చెత్తను సరిగ్గా తొలగించడంలేదని,దీనివల్ల వీధి కుక్కల బెడదవల్ల ,ప్రార్థన మందిరాలవద్ద అనుకోని సంఘటనలు జరిగినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ సమస్యలు శాంతిభద్రతలకు ప్రమాదకరంగా మారుతుందని,బల్దియా అధికారులు త్వరగా చెత్తను ఏప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆయన కోరారు. గణేష్ నిమజ్జనం సజావుగా జరుగడానికి వీలుగా ఊరేగింపు మార్గాల్లో గుంతలు లేకుండా చూడాలని,బల్దియా అధికారులు,పోలీసులతో సమన్వయం చేసుకుని ప్యాచ్ వర్క్లు చేపట్టాలని, ఊరేగింపులో విగ్రహాల ఏత్తు విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిర్వాహకులను కోరారు. డి.జె.లవల్ల కలిగే శబ్ద కాలుష్యం,దానివల్ల ఆరోగ్యంపైపడే ప్రభావాల గురించికూడ వివరించి,ఈ విషయంలో నిర్వాహకులు పూర్తిగా సహకరించాలని,గణేష్ ఉత్సవాలకు ఏలాంటి ఆటంకాలు లేకుండా పోలీసులు పూర్తిగా సహకారం అందిస్తారని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఉత్సవ సమితి అధ్యక్షులు రాఘవరెడ్డి, శశిధర్రెడ్డి,గోవింద్ రాఠితోపాటు,హైదరాబాద్,సైబరాబాద్,రాచకొండ పోలీస్ కమీషనర్లు,బి.జె.పి. గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారి రాధికతోపాటు పలువురు అదనపు డి.సి.పి.లు,ఏ.సి.పి.లు,ఇన్స్పెక్టర్లు,ఎస్.ఐ.లు,వివిధ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత్నగర్ గణేష్ ఉత్సవ కమిటి గణనాథుడికి సంజయ్కుమార్ ప్రత్యేక పూజలు

సంజయ్కుమార్ను సత్కరించిన నిర్వాహకులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్నగర్ గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్కుమార్ దర్శించుకొని ఉత్సవ కమిటి అధ్యక్షులు నేలపాటి రామారావు, కార్యదర్శి లగ్గోని శ్రీధర్గౌడ్లతో కలిసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సంజయ్కుమార్ను శాలువాతో సత్కరించారు. నవరాత్రి ఉత్సవాలను ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడం సంతోషదాయకంగా ఉందని, ప్రతి రోజు ప్రత్యేక పూజలు, ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు భక్తులకు ప్రసాద వితరణ ప్రతి రోజు నిర్వహించడం పట్ల సంజయ్కుమార్ సంతోషం వ్యక్తం చేస్తు ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి అధ్యక్షులు నే లపాటి రామారావు, కార్యదర్శి లగ్గొని శ్రీధర్గౌడ్, కోటి శ్రీనివాస్గౌడ్, అశోక్కుమార్గౌడ్, కె. రవికాంత్, యువిఎన్బాబు, దామోదర్రెడ్డి, జియస్ఆర్మూర్తి, కె. కిరణ్కుమార్గౌడ్, సిహెచ్. జానకిరామ్, ప్రశాంత్నగర్ కాలనీ అద్యక్షులు బాలాజీనాద్, జి.మాధవరావు, కరుణాకర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శారదానగర్లో ఘనంగా గణనాధుని నవరాత్రి ఉత్సవాలు

- శ్రీ పంచముఖ ఆంజనే స్వామి ఆలయం ఆవరణలో గణనాధుడి వద్ద ప్రతి రోజు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు
- బుధవారం ఆహుతులను ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం శారదానగర్ కాలనీలోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన గణనాదుడి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా నిర్వాహకులు ప్రతి రోజు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులోభాగంగా బుధవారం సాయంత్రం డా. జ్యోతి శేఖర్ శిష్య బృందం నిర్వహించిన కూచిపూడి నృత్య కార్యక్రమం ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి అధ్యక్షులు యజ్ఞ భగవాన్, ప్రధాన కార్యదర్శి సి.వి. సుబ్బారావు, ఆలయ కమిటి సభ్యులు, కాలనీల వాసులు పాల్గొన్నారు.

# గణనాధుల సేవలో సామ మహేశ్వర్రెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃగణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గంతో పాటు శివారు ప్రాంతాల్లోని గణనాథులను తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు సామ మహేశ్వర్రెడ్డి దర్శించుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మహేశ్వర్రెడ్డిని శాలువాలతో సత్కరించి మెమొంటోలు అందజేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని వనస్థలిపురం ఫేస్-1 మహంకాళీ యూత్ అసోసియేషన్, బిఎన్రెడ్డినగర్ డివిజన్ ఎస్కెడినగర్లోని ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్, ఇంజాపూర్లో శ్రీ వెంకటేశ్వర గణేష్ యూత్ అసోసియేషన్, దేశ్ముఖ్ విలేజ్లో గల్లీ దోస్తానా యూత్ అసోసియేషన్, జాఫర్ గూడ విలేజ్లో శ్రీ కృష్ణ యాదవ సంఘం వారి గణనాధులను మహేశ్వర్రెడ్డి దర్శించుకొని ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో చేసుకున్నాం, నిమజ్జనం కార్యక్రమాన్ని కూడా ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకుందామని సూచించారు.

## వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు మాగంటి సునీత గోపీనాథ్



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వినాయక నవరాత్రుల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు మాగంటి సునీత గోపీనాథ్ గురువారం పలు వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని స్వామి వారిని కోరినట్లు తెలిపారు. అనంతరం ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు, మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

### గణేష్ మండపాలను సందర్శించిన పులిపాటి రాజేశ్ కుమార్



చార్మినార్, మేజర్ న్యూస్: బహాదూర్‌పురా నియోజకవర్గం లో గల పలు గణేష్ మండపాలని కుటుంభ సభ్యులతో బహదూర్ పురా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పులిపాటి రాజేశ్ కుమార్ దర్శించుకొన్నారు. ప్రత్యేకంగా దూద్ బౌలి ఉందా బజార్ లో సుమీత్ గౌడ్, సందీప్ గౌడ్ తదితర మిత్రమండలి జై వీర్ హనుమాన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ప్రత్యేక గణేష్ మండపం ని దర్శించుకొని ఇటీవల ఆ మండపం తరపున 11 లక్షలతో వేయించి చేసిన సామజిక సేవలను కొనియాడడం జరిగినది. వీరు చేసిన సామజిక సేవలను యావత్ గణపతి మండపాల ప్రతినిధులు హంగులు ఆర్భాటాలకు వెళ్లకుండా ఇలా సేవ కార్యక్రమాలని ప్రోత్సహించాలని పులిపాటి రాజేశ్ కుమార్ కోరారు.

### విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పే ప్రతి టీచర్ ఉత్తమ ఉపాధ్యాయుడే : కె.యం.ప్రతాప్




జీడిమెట్ల మేజర్ న్యూస్ : విద్యార్థులకు చక్కని విద్యాబుద్ధులు నేర్పే ప్రతి టీచర్ ఉత్తమ ఉపాధ్యాయుడేనని కె.యం.ప్రతాప్ అభివర్ణించారు. గురువారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందనగర్లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో స్కూల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ విచ్చేశారు. ఈ సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో పదవ తరగతిలో మొదటి ర్యాంకు సాధించిన ఎస్ కావ్య కు (572/600)కు, రెండవ ర్యాంకు సాధించిన పి హరిచరణ్ (560/600)లకు 10000 చొప్పున నగదు పురస్కారాన్ని వారి తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులకు బహుమతులను ఇచ్చి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతిలో కష్టపడి చదివి మంచి ర్యాంకులను సాధించాలన్నారు. మంచి ర్యాంకులు సాధించిన వారికి ఇంకా పెద్ద మొత్తంలో నగదు పురస్కారాన్ని అందజేస్తామన్నారు. విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని, చదువుతోపాటు ఆటపాటల్లోనూ రాణించాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రేమావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ విగ్రహ నిమజ్జనం-మిలాద్ -ఉన్ -నబీ పండుగ ఉత్సవాలపై పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన సి.పి. సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గణేష్ విగ్రహ నిమజ్జనం సామూహిక శోభయాత్ర-మిలాద్ -ఉన్-నబీ పండుగ ఉత్సవాలను పురస్కరించుకుని ముందు జాగ్రత్త చర్యగా తీసుకోవల్సిన పోలీసు బందోబస్తు ప్రణాళికలను నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తన కార్యాలయంలో ప్రత్యేకంగా పోలీసు ఉన్నతాధికారులతో సమీక్షించి,అధికారులతో పూర్తి విశ్లేషణతో వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. అనంతరం కమీషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ నాలుగవ తేది రాత్రి (మిలాద్) ప్రవక్త మహ్మద్ పుట్టిన రోజు సందర్భంగా జరుగనున్న వేడుకలను,గణేష్ విగ్రహాల కదిలికలకు ఏలాంటి ఇబ్బందులు లేకంండా చూసుకోడానికి తగిన ప్రణాళికలను సిద్ధం చేసినట్లు ఆయన చెప్పారు. ఈనెల 5వ తేది శుక్రవారం రోజున ప్రవక్త మహ్మద్ పుట్టిన రోజు ,శుక్రవారం కావడంతో చివరి నిమిషంలో నిమజ్జనానికి కావల్సిన ఏర్పాటు చేస్తారని,దానికి తగ్గ ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈనెల 6వ తేదిన సామూహిక వినాయక విగ్రహాల నిమజ్జనం శోభయాత్ర జరుగుతుందని, ఖైరతాబాద్ గణేష్ విగ్రహం కదిలిక ,నిమజ్జనంకోసం ప్రత్యేకం ఏర్పాట్లు చేసినట్లు,ఈసందర్భంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఎం.జె. మార్కెట్‌లో నిర్వహించే ఓ ర్యాలీలో పాల్గొనడానికి వస్తున్నందున అందుకుతగ్గట్లుగానే భారీ పోలీసు బందోబస్తు భద్రతను పెంచడం జరిగిందన్నారు. వినాయక నిమజ్జనం ప్రక్రియ 40గంటలపాటు కొనసాగుతుందని, దానికోసం అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, నగరంలోని అన్ని ప్రాంతాల్లో బ్లూ కోల్ట్స్,పెట్రోలింగ్ బృందాలు తమ పర్యవేక్షణను పెంచాలని,నిమజ్జనం ఊరేగింపు మార్గమధ్యంలో బషీర్‌బాగ్,ఎం.జె. మార్కెట్‌వంటి పెద్ద కూడళ్ళవద్ద ట్రాఫిక్ ప్రణాళికను పటిష్టం చేయాలని ఆయన చెప్పారు. మండప నిర్వాహకులు ఏలాటి ఆలస్యం లేకుండా విగ్రహాలను నిమజ్జనం చేయాలని,విగ్రహాలను తీసుకువచ్చిన వారికి అవసరమైన అన్ని లాజిస్టికల్ మద్ధతును అందించాలని పోలీసులకు సూచించారు. పోలీసులకు సమాచార లోపం లేకుండా ఉండేందుకు అదనంగా వి.హెచ్.ఎఫ్. సెట్లు సమకూర్చాలని సూచించడం జరిగిందని, ఊరేగింపులో పాల్గొనే ప్రతి వాహనం డ్రైవర్ల సమాచారాన్ని సేకరించుకోవాలని,సంబంధిత సెక్టార్ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. నిమజ్జనం ఊరేగింపుకు ఏలాంటి అడ్డంకులు కలుగకుండా సంబంధిత అధికారులు చూసుకోవాలని, మార్గమధ్యలో కేబుల్స్ చెట్ల కొమ్మల వల్ల విగ్రహాలు ఆగకుండా చూసుకోవాలని,స్వాగత వేదికల నిర్వాహకులు రోడ్లను పూర్తిగా ఆక్రమించుకోకుండా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు సి.పి. విక్రమ్‌సింగ్ మాన్, స్పెషల్ బ్రాంచ్ డి.సి.పి. కె. అపూర్వరావు, ఐ.టి.సెల్ డి.సి.పి. పుష్ప, డి.సి.పి. స్మిత్, ఇతర అధికారులు అడిషనల్ సి.పి. క్రైమ్ పి. విశ్వ ప్రసాద్, జాయింట్ సి.పి. ట్రాఫిక్ డి. జోయల్ డేవిస్‌తోపాటు పలువురు జోనల్ డి.సి.పి.లు వర్చువల్‌గా పాల్గొన్నారు.


# పద్యకవిత్వం 'వడియాలు' వడ్డించిన కవి డా.జనువాడ రామస్వామి!!

▶▶ తియ్యని పద్యాలు, కమ్మని 'వడియాలు'!!

▶▶ జనువాడ సాహితీ సృజన 19 గ్రంథాలు!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : డా.జనువాడ రామస్వామి కవి ,విశ్రాంత ప్రిన్సిపాల్. మెయి నాబాద్,చిలుకూరు స్వస్థలం. "ఆధునికాంధ్ర సాహిత్యంలో సంస్కరణ"-కవిత్వంపై పీహెచ్‌డీ చేసారు.సాహిత్య సృజనేగాక, సామాజిక సేవలో ముందున్నారు. జనువాడ పార్వతమ్మ-ఆగమయ్య కవి తల్లిదండ్రుల జ్ఞాపకార్థము ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని చిలుకూరు గ్రామ పంచాయితీలో ఏర్పాటు చేసారు (2022),అమ్మానాన్న కు నివాళిగానే 'జనువాడ గెస్ట్ హౌజ్' యాదగిరి గుట్టలో నిర్మించారు(2024).చిలుకూరు మల్లికార్జున దేవాలయంలో ధ్వజస్తంభం నిర్మించారు(2019).19పుస్తకాలను ఆయన వెలువరించారు. శ్రీచిలుకూరి వేంకటేశ్వరశతకము, శ్రీచిలుకూరి శ్రీనివాసశతకము, శ్రీవెంకటాచల నివాస శతకము, తిరుమలేశ శతకము, కోనేటి రాయుని శతకము ..తదితర శతకాలను రచించి కవి జనువాడ చిలుకూరి బాలాజీపై తన భక్తిని చాటుకున్నారు.ఈనాటి లోకరీతిని పద్యరూపలో 'వడియాలు'-కవిత్వంగా మనకు తాజాగా అందించారు.సామాజిక కవిగా కీర్తిపొందారు. కందము, తేటగీతి, సీసము-పద్యప్రక్రియల్లో 'వడియాలు' పద్య కవిత్వం రాసారు జనువాడ రామస్వామి ఈ పద్యాలు మచ్చుకు ఇలా....ఇంతుల మాటలకర్థము /కొంతైనను తెలుసుకొనుము కోర్కెలు తీరన్/పంతానికి పోబోకుము/ఇంతులు ఈ దేశనాడి ఇహపరములకున్(3వ పద్యము), కారాగారము నేతల/తారా తోరణమయినది ధనదాహమునన్/వీరే తిహారు జైలుకు/మేరాభారత్ మహాన్ మిడుతల మేయన్(17), చదువానివాడే విజ్ఞుడు/చదివిన యుద్యోగ మేది సారము చూపన్/చదువే బాధించునిచట/చదువుల సామర్థ్యమిచ్చుట చాటునదాగున్ (30),నారి శక్తిని గూర్చి నానా కథలు చెప్పి/గడప దాటకమను కథలు ఎన్నో(65),ఆడితప్పని వంశమే ఆదినుండి/పెంకుటిల్లులే నాడు పెద్ద బంగ్లా/చీకు చింతలు లేనట్టి చిన్నగుడిసె/వెన్నదిన్నటి చోరుడే వెన్నుదన్ను(91), జాతిసంగతి మర్చిన జాణలిచట /మతము మమతను మరచిన మనసులిచట/కులము బలమంటు కునుకుదీయ/వర్గభేదముల్ సృష్టించి మార్గమనిరి(101)....ఇలా మొత్తం 153 పద్యాలు రాసారు జనువాడ. కవిత్వం బంగారం.బంగారుతీగల్లో ఈ పద్యాలు ముత్యాల హారంలా శోభిల్లుతున్నాయి. సాహితీవిందులో వడ్డించిన 'వడియాలు'-గా జనువాడ గొప్పపద్యాలను, కమ్మని పద్యాలను రచించారు!!




### గణేష్ నవరాత్రుల పూజ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గణేష్ నేత



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలో ధరణి నగర్ శ్రీదేవి 124 డివిజన్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు టీం సుముక ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వినాయక పూజా కార్యక్రమంలో ముఖ్య అతిధులు శేరిలింగంపల్లి కాగ్రెస్ మహిళ అధ్యక్షురాలు జయచేంద్రిక, సీనియర్ నాయకులు నల్ల సంజీవ రెడ్డిలతో పాటు జిల్లా గణేష్ నేత పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ ఈ ధరణి నగర్ లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల సమక్షంలో పూజ కార్యక్రంమం, అన్నసంతర్పణ విశిష్ట అతిధులుగా మముల్ని ఆహ్వానించడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ రూబెన్ నాయకులు రవి, మనెమ్మ, రాజ్యలక్ష్మి, సౌందర్య, శ్రీను, స్వరూప, సాయి, లాలన్ వెంకటకృష్ణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్‌లో 10,000 పర్యావరణ అనుకూల సీడ్ గణేశ్‌ల పంపిణీ : కాసాగ్రాండ్ స్ఫూర్తిదాయక చొరవ




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : గణేష్ చతుర్థి పండుగను పచ్చదనంతో, పర్యావరణానుకూలంగా జరుపుకునే లక్ష్యంతో రియల్ ఎస్టేట్ దిగ్గజ సంస్థ కాసాగ్రాండ్ "సీడ్ గణేశ్" ప్రచారాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించింది. ప్రముఖ నటుడు, రచయిత, దర్శకుడు తనికెళ్ల భరణి ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఫ్లాగ్‌ఆఫ్ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా, విత్తనాలను కలిగిన మట్టి విగ్రహాల రూపంలో 10,000 పర్యావరణ స్నేహపూర్వక గణేశ విగ్రహాలను నగరంలోని వివిధ హౌసింగ్ సముదాయాలకు పంపిణీ చేశారు. వీటిని నిమజ్జనం చేసిన తర్వాత మొక్కలుగా పెరిగే విధంగా రూపొందించారు. దీంతో భక్తి, సంప్రదాయం మాత్రమే కాకుండా, భవిష్యత్తు తరాలకు పచ్చదనం అందించే చొరవగా మారింది.ప్రచార వ్యాన్ ప్రతి ప్రాంతానికి చేరి విగ్రహాలను అందించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణపై చైతన్యాన్ని పెంపొందించింది. నివాసితులు పెద్ద ఎత్తున పాల్గొని, ఈ ఆలోచనాత్మక ప్రయత్నానికి మద్దతు తెలిపారు.